మనం
నిజామాబాద్
కామారెడ్డి - ఆదిలాబాద్ - నిర్మల్
గురువారం | 4 జనవరి | 2018 | పేజీలు : 16

బీడీసీగార్స్, కార్మికులకు జీవన భృతి ఇవ్వాలి



కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న బీడీసిగార్ యూనియన్ నాయకులు

నిజామాబాద్ టౌన్, జనవరి 3 మనంన్యూస్: నిజామాబాద్ పట్టణంలో బుధవారం కలెక్టరేట్ ముందు బీడీ సిగార్స్ యూనియన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్‌కు సంఘ నాయకులు విజ్ఞపన పత్రం ఇచ్చి బీడీ కార్మికులను అన్ని రంగాలలో ఆదుకోవాలని విన్నవించారు. ఈకార్యక్రమంలో రఫిక్, నగేష్, సంతోష్, నవీన్, గంగాధర్, శ్రీనివాస్, కిషన్, షేక్, సుజాత, చిన్నమ్మ, రవి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ క్యాలెండర్‌ను ఆవిష్కంచిన ఎమ్మెల్యే



ఆర్మూర్ ప్రతినిధి, జనవరి 3 మనంన్యూస్: తెలంగాణ ఉర్దూ ఫోరం ఆర్మూర్ డివిజన్ నూతన సంవత్సరం 2018 ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి తన నివాసంలో హైదరాబాద్ నూతన క్యాలెండర్‌ను ఉర్దూ జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలుపుతూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీయు జేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జఫర్‌అలీ, ఆర్గనైజేషన్ సైఫ్‌అలీ, ఎంఎం.హకీం, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

బోధన్ సబ్ కలెక్టర్‌గా
అనురాగ్ జయంత్



2

అక్రమ
బియ్యం
పట్టివేత



16



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి కె.సృజన

జూడీషరీ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ
జిల్లా న్యాయమూర్తి కె. సృజన

నిజామాబాద్ టౌన్, జనవరి 3 మనంన్యూస్: నిజామాబాద్ పట్టణంలో బుధవారం జిల్లా కోర్టులో కోర్టు కాన్ఫరెన్స్ హాలులో జూడీషరీ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ సభలో ప్రసంగిస్తూ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని, రిక్రూట్‌మెంట్ చేస్తానని, అన్ని రకాలుగా ఉద్యోగులను ఆదరిస్తానని, జిల్లా న్యాయ మూర్తి ఉద్యోగులనుద్దేశించి అన్నారు. ఈకార్యక్రమంలో పళ్ల డాక్టర్ ఐలసాంబశివరావు, సంఘ అద్యక్షులు రాశేఖర్‌రెడ్డి, కార్యవర్గం సయ్యద్ రబ్బానీ, ఉమామహే శ్వరరావు, ప్రకాష్, జుడీషియరీ ఉద్యోగులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి మండలంలో
ఏయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలి:ఎంపీ



కేంద్ర మంత్రికి ఏయిర్‌పోర్టుపై వినతిపత్రం సమర్పిస్తున్న ఎంపీ కవిత

ఆర్మూర్ ప్రతినిధి, జనవరి 3 మనంన్యూస్: కేంద్ర పౌర విమానయన శాఖ మంత్రి అశోక్‌గజపతి రాజును నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత బుధవారం కలిశారు. నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి మండల వద్ద ఏయిర్‌పోర్టు ఏర్పాటుకై కేంద్ర మంత్రికి ఎంపీ వినతిపత్రం అందజేసింది. ఏయిర్‌పోర్టు ఏర్పాటుకు సాధ్యసాధ్యలను పరిశీలించేందుకు కేంద్ర కమిటీని పంపాలని ఎంపీ కవిత కోరారు. దీనికి కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు సానుకూలంగా స్పందించారు.

బోధన్ సబ్ కలెక్టర్‌గా
అనురాగ్ జయంత్

నిజామాబాద్ క్రైం, (బోధన్): జనవరి 3 మనంన్యూస్ : 12నెలలు బోధన్ సబ్ కలెక్టర్‌గా పని చేసిన సిక్తాపట్నాయక్ హైదరాబాద్ జిహెచ్ఎంసి అదనపు కమిషనర్‌గా బదిలీ పై వెళ్లారు. ఈస్థానంలో 2015 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన అనురాగ్‌జయంత్ బోధన్ సబ్‌కలెక్టర్ బదిలీపై వస్తున్నారు.

దేశానికి, బీసీ సంఘాలకు
ఆదర్శం సావిత్రిభాపూలే



నిజామాబాద్ టౌన్, జనవరి 3 మనంన్యూస్ : నిజామాబాద్ పట్టణంలో బుధవారం బిసి సంఘాల నాయకులు నిర్మల స్కూల్ దగ్గర అంబేద్కర్ కాలనీలో 187వ జయంతిలో నివాళ్ళులార్పించి సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో సంఘ నాయకులు బుస్సా ఆంజనేయులు, కరిపె రవీందర్, గంగాకిషన్, శోభ, సుజాత, సుర్నార్ గంగాధర్, లక్ష్మీనారాయణ, రాజు, సతీష్, రెడ్డి, అనిల్, గోపి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప కమిటీ హాల్‌కు
రూ.5 లక్షలు మంజూరు

కామారెడ్డి ప్రతినిధి, జనవరి 03, మనం న్యూస్ః కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అయ్యప్ప కమిటి హాల్‌కు రూ.5 లక్షలు ఎమ్మెలీస షబ్బీర్ అలీ నిధుల నుండి మంజూరు చేసినందుకు అయ్యప్ప సేవా సంగం అధ్యక్షులు చీల ప్రభాకర్, మాజీ మున్సిపల్ చైర్మన్లు కైలాస్ శ్రీనివాస్, యదా అంజయ్య, మున్సిపల్ కౌన్సిలర్ బట్టు మోహన్, కూర శ్రీనివాస్, పిప్పిరి శ్రీనివాస్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే
187వ జయంతి



సదాశివనగర్, జనవరి 03, మనం న్యూస్ః మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం చదవుల తల్లి సావిత్రిబాయి పూలే 187వ జయంతిని మండల విద్యాధికారి మోసస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి మహారాష్ట్ర సతారా జిల్లాలో నయాగావ్ అనే గ్రామంలో 1831 జనవరి 3న జన్మించారని, ఆవిడ భారతదేశంలోనే 1848 మే 12న మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించి ఉపాధ్యాయురాలిగా విద్యబోధనలు చేశారు. కేవలం 4 సంవత్సరాలలోనే గ్రామీణ ప్రాంతంలో 20 పాఠశాలలను ప్రారంభించి ఉచిత విద్యను అందించారు. అనాటి సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైన మడమ తిప్పని దీశాలిగా ఆమె ముందుకు వెళ్లారని 1848లోనే దేశంలో విద్యా ఉద్యమం ప్రారంభించిన మొదటి మహిళ సావిత్రి బాయి జయంతిని భారతదేశ మహళ ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాలెండర్ షెడ్యూల్ కాలం నిర్ణయిస్తుంది

కె. సృజన, జిల్లా న్యాయమూర్తి

నిజామాబాద్ టౌన్, జనవరి 3 మనంన్యూస్ : నిజామాబాద్ పట్టణంలో బుధవారం బార్ అసోసియేషన్ జిల్లా కోర్టులో సమావేశపు హాలులో న్యాయవాదుల పరస్పర సహకార సంఘం క్యాలెండర్‌ను జిల్లా న్యాయమూర్తి కె. సృజన ఆవిష్కరించి సామాన్య ప్రజలకు, సమాజానికి ఉపయోగపడాలని, న్యాయమూర్తులు, న్యాయవాదులు, అవగాహన సదస్సుల ద్వారా ప్రజలకు న్యాయం చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో న్యాయమూర్తులు ఉదయ్‌కుమార్, ఎస్‌విపి సూర్యచంద్రకళ, శ్రీనివాస్‌శివరాం, సుదర్శనం, అఫ్రోజ్ అక్తర్, మీరాసారాదానమ్మ, జావిద్‌పాషా, రామలింగంగౌడ్, కుమారిచందన పాల్గొనగా న్యాయవాదులు సంఘం అద్యక్షులు రాజ్‌కుమార్ సుబేదార్, కార్యదర్శి మిథుల తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి సృజన

వంద సంవత్సరాల క్రితమే సావిత్రిబాయి పూలే సంఘసేవ



విగ్రహానికి పూలమాలలువేస్తున్న బస్వలక్ష్మీనర్సయ్య, నాయకులు

ధన్‌పాల్‌సూర్యనారాయణగుప్త, బస్వలక్ష్మీనర్సయ్య

నిజామాబాద్ టౌన్, జనవరి 3 మనంన్యూస్: నిజామాబాద్ పట్టణంలో బుధవారం ప్రభుత్వ ఐటిఐ మైదానంలో ఐటిఐ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు 187వ జయంతి వేడుకలు ఘనంగా నివాళ్ళులార్పించారు. ఈసందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి కీర్తి ప్రతిష్టలను కొనియాడారు. ఈకార్యక్ర మంలో బిజెపి రాష్ట్ర నాయకుడు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త ప్రసంగంలో నాటి కాలంలో అగ్రవర్ణాల దూరహాకారం దళితులు గురయ్యారని, అణగారిన కులాల వారికి చదువుల తల్లి అయి సేవా కార్యక్రమాలు చేసిందని, సావిత్రిబాపూలే కొట్లాది మందికి దేవత అయిందన్నారు. ఈకార్యక్రమంలో బస్వా క్ష్మీనర్సయ్య ప్రసంగంలో 20 పాఠశాలలో నెలకొల్పి బాల్య వివాహాలు, వితంతు వివాహాలు ప్రోత్సహించరాదని అన్నారు. ఈకార్యక్రమంలో బుస్సా శంకర్, కార్పొరేటర్ లతదేవెందర్ రెడ్డి, ఆకుల శ్రీనివాస్, దొంతుల రవి, విజయ్, అరుణ్, భీంరావు, మచ్చల్ శ్రీనివాస్, తదతర కార్యకర్తలు పాల్గొన్నారు.

కట్టుబాట్లకు తెగించి బ్రహ్మణ పిల్లాడిని దత్తత

నిజామాబాద్ టౌన్, జనవరి 3 మనంన్యూస్: నిజామాబాద్ పట్టణంలో బుధవారం 187వ సావిత్రిభాపూలే జయంతి వేడుకల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విగ్రహానికి పూలమాలతో నివాళ్ళులార్పించారు. ఈకార్యక్రమంలో వక్తలు ప్రసంగిస్తూ నాటి కాలంలో బ్రహ్మణ దురంహాకారాలకు దళితులు బలిఅయ్యారని, కట్టుబాట్లు తెగించి సావిత్రిబాపూలేకి పిల్లలు లేకపోతే బ్రహ్మణ పిల్లాడిని దత్తత తీసుకుందని, కరువు సమయంలో అన్నపూర్ణగా ఆదుకుందని, బహ్మాజనులకు జీవితం అంకితం చేసి ఎందరికో ఆదర్శంగా మారిందని విశిష్టగా పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సుఖ్‌జిత్‌స్టార్చ్ మిల్స్ అధినేత రాజీవ్‌పురి, వక్తలు పెద్ది వెంకట్రాములు, రమేష్‌బాబు, ఐద్వా నాయకురాలు సబ్బని లత, ప్రిన్సిపాల్ లక్ష్మన్, గంగాధరప్ప, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పెద్దివెంకట్రాములు

టీజీవీపీ 187 సావిత్రిబాపూలే జయంతి



మాట్లాడుతున్న రాజ్‌కుమార్‌సుబేదార్

లోక్‌అధాలత్ సభ్యుడు రాజ్‌కుమార్ సుబేదార్

నిజామాబాద్ టౌన్, జనవరి 3 మనంన్యూస్: నిజామాబాద్ పట్టణంలో బుధవారం తెలంగాణా విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో 187 సావిత్రాబాపూలె జయంతి వేడుకలు కోటగల్లీ విశ్వశాంతి కళాశాలలో యువత మీ భవిత' అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. వక్తలు భానుచందర్, జిల్ల నాయకులు ప్రవీన్, గోపి. కైలాస్, లడ్డూ, అనిరుద్ తదితరులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో సుబేదార్ ప్రసంగంలో యువత అన్ని రంగాలలో ఉన్న వసతులు వినియోగించుకోవాలని కోరారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు

బోధన్‌టౌన్, జనవరి 3, మనంన్యూస్ : బోధన్‌పట్టణ శివారులోని థమాస్ డి.ఇ.డి కళాశాలలో సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలను బుధవారం రోజున ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛాత్రోపాధ్యాయులకు ఉపన్యాస పోటీలను నిర్వహించారు. అనంతరం సీనియర్ అధ్యపకురాలు నాగజ్యోతిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ అశోక్‌కుమార్ రోడే మాట్లాడుతూ సావిత్రిబాయి భారతదేశంలో మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా మరియు రచయిత్రిగా రాణించారని అన్నారు. బ్రిటిష్ విద్యకు వ్యతిరేఖంగా భారతదేశ సంస్కృతికి విద్యాభివృద్దికి ఎనలేని కృషిచేశారు. సావిత్రిబాయిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోని ఉన్నత స్థాయిలో ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నరేందర్, ఉపేందర్, చాద్‌పాష, శ్రీనివాస్, ఉస్మాన్, ఖాజా, నాగజ్యోతి, ప్రీతీ, శుభాంగి, కలీం, కస్తూరి, సమ్రీన్, షాదుల, సైయద్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయురాలిని సన్మానించారు

ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం



ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న ఎంపీపీ లలిత అశోక్ పటేల్

బిచ్‌కుంద, జనవరి 3 మనంన్యూస్: కామారెడ్డి జిల్లా బిచ్‌కుంద మండల కేంద్రంలోని తెలంగాణా ప్రాంత ఉపాధ్యాయసంఘం బిచ్‌కుంద ఆధ్వర్యంలో భారత మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘ సంస్కర్త లోకానికి స్పూర్తిగా నిలిచింది. సావిత్రిబాయి పూలె జయంతి బుధవారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల బిచ్‌కుందలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో తపస్ బిచ్‌కుంద తరపున బాలికల ఉన్నత పాఠశాల తెలుగు పండితురాలు వైజయంతి మాల ఉపాధ్యాయురాలికి బిచ్‌కుంద ఎంపిపి లలిత అశోక్ పటేల్ చేతుల మీదుగా సత్కరించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎంపిడివో సాయిబాబా, ఎంఇవో బాబురావు, తపస్ అధ్యక్షుడుపి రచ్చ శివకాంత్, ఎం. విజయ్‌కుమార్, స్వరూప, మోన్నావార్ జనార్దన్, కయ్యూం, అస్మా, సిద్దాలక్ష్మీ, అనిత, విజయక్ష్మీ, విఠల్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వంటగదుల పరిశీలన

ఎల్లారెడ్డి, జనవరి 3 మనంన్యూస్ : జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఎల్లారెడ్డి మండల కేంద్రంకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలకు, ఆదర్శ పాఠశాలలకు ప్రభుత్వం ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా 13 వంటగదులను మంజూరు చేసిందని ఒక్కొక్క వంటశాలకు 2లక్షల 20వేల రూపాయలు మంజూరయ్యాయని మండల విద్యాధికారి వెంకటేశం తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో నిర్మాణం జరుగుతున్న వంటశాలను ఆయన పరిశీలించారు. వంటశాల నిర్మాణంలో ఎటువంటి నాణ్యత లోపించకూడదని ఆయన గుత్తేదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

52వసారి రక్తదానం చేసిన బాలు



కామారెడ్డి ప్రతినిధి, జనవరి 3 మనంన్యూస్: కామారెడ్డి పట్టణంలోని జాగృతి హాస్పిటల్‌లో తాడ్వాయి మండలంలోని చందాపూర్ గ్రామానికి చెందిన నవీన్ అనే బాలుడు రక్తహీనతతో బాధపడుతుండడంతో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బాలు 52వసారి విటి. ఠాకూర్ బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని అందజేయడం జరుగుతుందని, 2017వ సంవత్సరంలో కామారెడ్డి రక్తదాతల సమూహాన్ని వాట్సాప్ ఏర్పాటు చేసి 2వందల మంది సభ్యులుగా ఉండడం జరిగింది. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి రక్తాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. స్వచ్ఛంగా రక్తదానం చేయదలుచుకున్న వారు వారి వివరాలను 9492874006 (కామారెడ్డి రక్తదాతల సముహం) పంపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో టెక్నిషియన్ చందన్, నవీన్, నర్సింలు, రాజు పాల్గొన్నారు.

పూలేబాయి జయంతి వేడుకలు

ఎల్లారెడ్డి, జనవరి 3 మనంన్యూస్ : మహిళామని సావిత్రిబాయి పూలె 187వ జయంతి వేడుకలను బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి నక్క గంగాదర్ అధ్యక్షతన పూలేబాయి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి సామెల్, ఎంఇవో వెంకటేశం, మండల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మం దీక్ష గోడ పత్రిక ఆవిష్కరణ



మండల విద్యాధికారి బాబురావు చేతుల మీదుగా గోడ పత్రిక ఆవిష్కరణ

బిచ్‌కుంద, జనవరి 3 మనంన్యూస్: కామారెడ్డి జిల్లా బిచ్‌కుంద మండల కేంద్రంలో తపస్, పిఎస్ఇయ మండలశాఖ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి బాబురావు చేతుల మీదుగా అయుత దర్మం దీక్ష గోడ పత్రిక ఆవిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలో టిఎస్‌సి పిఎస్ఇయు మండల ప్రధాన కార్యదర్శి హైమద్ మాట్లాడుతూ సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానంను కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. అంతేకాకుండా జనవరి 7న ఆదివారం గజ్వేల్‌లో జరిగే ధర్మం దీక్షలో ఉపాధ్యాయులు ఉద్యోగులు భారీ మొత్తంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పిఆర్‌టియు మండల అధ్యక్షుడు సీమ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సంతోష్ రాథోడ్, ఈర్షద్ అలీ, నహీం, కయ్యూమ్, కిషోర్, శివకాంత్, జనార్దన్, శ్రీనివాస్, నాగ్‌నాథ్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

బోధన్ పట్టణంలోని వార్డులో పర్యటించిన కమిషనర్

బోధన్,జనవరి 3 మనంన్యూస్ :బోధన్ పట్టణంలోని బుధవారం రోజున మున్సిపల్ కమిషనర్ స్వామి నాయక్ పట్టణంలోని పలు వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పట్టణంలో ఎవరైన బహిరంగ మల విసర్జచేయరాదని పట్టణాని స్వచ్ఛభారత్‌గా తీర్చి దిదేందకుప్రతి ఒక్కరు సహకరించాలని అయన సూచించారు. పట్టణంలోని పలు వార్డులోని అయన పర్యటించి వార్డులో ప్రజలతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదోడ్లు నిర్మించుకోవాల అన్నారు. పట్టణంలోని పలు వార్డులో బహిరంగ మల విసర్జనకు పాటుపడుతున్న పలువురిని మందలించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యక్తి గత మరుగుదోడ్ల నిర్మాణం కోసం 12వేల రూపాయిలు మంజూరు చెస్తున్నారని ఇట్టి అవకాశాని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని స్వచ్ఛబోధన్‌కు సహకరించాలని అయన కోరారు.అయన వెంట మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



వార్డులో పర్యటిస్తున్న దృశ్యం

ఘనంగా బిజెపి ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ



పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

బోధన్‌టౌన్, జనవరి 3 మనంన్యూస్ :బోధన్ పట్టణంలోని బుధవారం రోజున సావిత్రిబాయిపూలే 187 జయంతి సందర్భంగా బిజెపి, బిసిమోర్చ బోధన్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి మోర్చజిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్‌చారి మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే అశయాలకు అనుగునంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని అయన అన్నారు. బిసిల అభ్యున్నతికి ప్రభుత్వాలు కట్టుబడి ఉండాలని అయన సూచిచారు. ఈ కార్యక్రమంలో బి.సి మోర్చ జిల్లా కార్యదర్శి గౌడుగు దర్మాపురి, పట్టణ అధ్యక్షులు గుమ్ముల రమణ,సుభాష్, రామరాజు, బొడ్డురవి, కడికెశివ, శ్రీకర్, సతీష్, విజయ్, శ్రీనివాస్ తదితరుల పాల్గొన్నారు.

రెండవ రోజుకు చేరిన ఎంఆర్‌పిఎస్ దీక్షలు

బోధన్‌టౌన్, జనవరి 3 మనంన్యూస్ :బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎంఆర్‌పిఎస్ ఉపవాస దీక్షలు 2వ రోజుకు చెరుకున్నాయి. బుధ వారం రోజునఈ దీక్షలను ఉద్దేశించి ఎంఆర్‌పిఎస్ జాయతియ కార్యదర్శి మాని కొలగంగాధర్, జిల్లా అధికార ప్రతినిధి సురేష్ మాట్లాడుతూ టి.ఆర్.ఎస్ ప్రభుత్వం వర్గీకరణకు అనుకులం మేనన్ని అని ప్రకటనలో చిత్తశుద్ది ఉంటె ప్రస్తుతం జరుగుతున్న సమావేశాలలో ఈ నెల 5వ తేదివరకు కొనసాగుతాయని కెసిఆర్ మాదిగల పట్ల ప్రేమ ఉంటె పార్లమెంట్ సమావేశం ముగిసేలోపు ముఖ్య మంత్రి నాయకత్వంలో అఖిల పక్షాన్ని డిల్లీకి తీసుకువెల్లి కేంద్రం పై ఒత్తిడి తీసు కురావాలని వారు కోరారు. లేని యడల టిఆర్ఎస్ ఎంపిల ద్వారా పార్లమెంట్‌లో ఎసి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ దీక్షలో గంగాధర్, అడాకుల తిమ్మప్ప, సాయిలు, శంకర్, నర్సిములు, నర్సింగ్‌రావు, లక్ష్మణ్, పోచ్చెటి, గంగాధర్, సాయిలు, రాజు తదితరులు దీక్షలో కూర్చున్నారు.



ఉపవాసదీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

టివియువి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పిస్తున్న టివియువి నాయకులు

కామారెడ్డి ప్రతినిధి, జనవరి 3, మనం న్యూస్: సావిత్రిబాయి పూలే జయంతిని 187వ జయంతిని పురస్కరించుకొని స్థానిక జివిఎస్ కళాశాలలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి జడల రజనీకాంత్ మాట్లాడుతూ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. చదువుల తల్లి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, గొప్ప సంఘ సంస్కర్త, సావిత్రి బాయి పూలే అని విద్యార్థులకు తెలిపారు. జిల్లాలో ఎస్పి, డిఎస్పి, డిఇఓట, డిపిఆర్ఓ, ముఖ్య పదవులు, అధికాలున్న వారిలో మహిళలే వున్నారని విద్యార్థులకు తెలిపారు. వీరిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థినులు ఉన్నత శిఖరాలను ఎదగాలని సూచించారు. మహిళ స్వశక్తిలో, ధైర్యంతో ముందుకెళ్లనే మహిళలు అభివృద్ది చెందుతారని, సావిత్రి బాయి పూలే ఆశయ సాధన కోసం పలు విద్యార్థినులు ఆమె అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు విజయ్, సాయికృష్ణ, రాజు, క్రాంతి, అధ్యాపకులు సునీత, పద్మ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

మందకృష్ణను అరెస్టుచేయడం సిగ్గుచేటు



ఎంఆర్‌వోకు వినతి పత్రంఅందిస్తున్న దృశ్యం

బోధన్‌టౌన్, జనవరి 3 మనంన్యూస్ : ఎంఆర్‌పిఎస్ వ్యవస్థపకఅధ్యక్షులు మందకృష్ణ మాదిగను అరెస్టు చేయడం సిగ్గుచేటని ఎంఆర్‌పిఎస్ నాయకులు బుధవారం రోజున బోధన్ తహసిల్దార్ గంగాధర్‌కు వినతి పత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎసిల రిజర్వేషన్, వర్గీకరణ కొరకు మందకృష్ణ మాదిగా ప్రజా సామ్య పద్దతిలో ఉపవాస దీక్షలు చెస్తుంటె అరెస్టుచేయడం సిగ్గుచేటని వారు అన్నారు. ఎంఆర్‌పిఎస్ ఉద్యమం ప్రజాసామ్య పద్దతిలో గత 23 సంవత్సరాలుగా ఉద్యమాని కొనసాగిస్తున్నామని కాని ప్రభుత్వం ఉద్యమాని అనిచేవేయడానికి ప్రయత్నం చేస్తుందని వారు అవేదన వ్యక్తం చేశారు.అడ్డకుల తిమ్మప్ప, గంగాధర్, అబ్బుయ్య, నర్సింగ్‌రావు, గంగాన్‌నర్సిములు, శంకర్, సాయిలు, బాలమణి, స్వాతి , పోచ్చెటి, లాలు, విజయ్, బారత్, వెంకటేశ్వర్లు , నవిన్ తదితరులు ఉన్నారు.

సిర్నాపల్లిలో గ్రామసభ



సిర్నాపల్లి గ్రామంలో గ్రామసభ

ఇందల్‌వాయి, జనవరి 3 మనంన్యూస్: ఇందల్‌వాయి మండలం సిర్నాపల్లి గ్రామంలో బుధవారం గ్రామసభ నిర్వహించడం జరిగింది. పలు అభివృద్ధి కార్యక్రమాలపై వ్యవసాయాధికారుల నుంచి తగిన సూచనలు తీసుకోవడం జరిగింది. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన 24 గంటల కరెంటు ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయం తెలిపారు. సర్పంచ్ సక్రిబాయి మరియు ఎమ్మార్వో సుధాకర్‌రావు మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్న నిర్మాణాలు తొందరగా వేగవంతం చేయాలని, అలాగే ఇంటిపన్ను బిల్లులు, భూసర్వే ఇతర కారణాల వలన సిసి రోడ్లు ఇంకా వాటి గురించి తీర్మానం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎమ్మార్వో సుధాకర్‌రావు, సఫీ, సర్పంచ్ సక్రిబాయి, గ్రామ పంచాయతీ సిబ్బంది, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని ఆత్మహత్యా ప్రయత్నం

నిజామాబాద్ క్రైం, (రెంజల్): జనవరి 3 మనంన్యూస్: రెంజల్ గ్రామంలో కస్తూర్బాగాంధీ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థిని బాపునగర్‌కు చెందిన ఆర్. సరిత (12) సంవత్సరాలు విద్యార్థిని పాఠశాల రెండవ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థిని బుధవారం ఇంటికి వెళ్ళుతానని ప్రిన్సిపాల్‌ను సెలవు కోరగా ఇంకా కొన్ని రోజులలో సంక్రాంతి సెలవులు ఉన్నాయని ఇప్పుడు వద్దని స్కూల్ మధ్యాహ్న సమయంలో మేడపై నుంచి దూకి ఆత్మహత్యకుపాల్పడినట్లు తెలిపారు. విద్యార్థిని జిల్లా కేంద్రాసుపత్రికి తరలించారు.

బోధన్ ఆసుపత్రిలో వాక్ఇన్ ఇంటర్వ్యూ

నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 3 మనంన్యూస్: బోధన్ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న నాలుగు సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులను కాంట్రాక్టు పద్దతిలో భర్తీ చేయడానికి జనవరి 12న సాయంత్రం 3గంటలకు వాక్ఇన్ ఇంటర్వ్యూను నిర్వహించుటకు నిర్ణయించారు. కావున ఆసక్తి ఉన్న ఎంబిబిఎస్, స్పెషలిస్టు అభ్యర్థులు తమ దరఖాస్తులను ఏరియా ఆసుపత్రి బోధన్‌లో జనవరి 11న సమర్పించాలన్నారు. జనవరి 12న జిల్లా కలెక్టర్ నిజామాబాద్ కార్యాలయంలో అందుబాటులో ఏరియా ఆసుపత్రి, బోధన్ కార్యాలయం సిబ్బందికి సమయం ఉదయం 11గంటల నుంచి 1గంటల వరకు తమ దరఖాస్తులను విద్యా మరియు ఇతర సంబంధిత దృవపత్రాల జిరాక్స్ ప్రతులను సమర్పించాలన్నారు. అభ్యర్థులు ఒరిజినల్ దృవపత్రాలతో జిల్లా కలెక్టర్ నిజామాబాద్ ఛాంబర్‌లో 12వ తేదీన సమయం 3గంటలకు హాజరు కావాలని జిల్లా ఆసుపత్రి సూపరిటెండెంట్ ఒక ప్రకటనలో తెలిపారు.

బీబీపేటలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

బీబీపేట, జనవరి 3 మనంన్యూస్: బీబీపేట మండల కేంద్రంలో సావిత్రిబాయిపూలే 187వ జయంతిని అంబేద్కర్ యువజన సంఘాలు గ్రామ పంచాయతీల ఆద్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. ఈక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి అభ్యుదయరాలు ఉపాధ్యాయురాలు క్రాంతిజ్యోతి అయిన ఆమె చేసిన సేవలను ఆమె చూపిన మార్గంలను ఆదర్శవంతంగా తీసుకోవాలని తెలియజేశారు. ఆమె మహిళలు చదువుకోవాలని మరియు మహిళలు ముందజలో ఉండాలని చెప్పిన వాక్దానాలు కొనసాగించాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాడి లింగం, బత్తిని జనార్ధన్, సూతరి రమేష్, కటామయ్య, దుంప నర్సింలు, కుర్మా దేవరాజు, దేవుని పల్లిదేవరాజు, అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



చిత్రపటానికి పూలమాలలువేస్తున్న యువజన సంఘు నాయకులు

దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే

బోధన్ రూరల్, జనవరి 3, మనం న్యూస్ ః భారతదేశంలో 1848 సంవత్సరంలో బాలికల కోసం పాఠశాలను ప్రారంభించిన దేశంలోనే మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలిగా చరిత్రలో నిలిచిన మహానీయురాలు సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలను బోధన్ అక్కినేని యువజన సంఘం అధ్వర్యంలో శ్రీనివాస విధ్యానికేతన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎం.ఇ.వో కందారే శంకర్ హాజరై మాట్లాడారు. కలియుగ విద్యాదేవి సావిత్రిబాయి పూలే అని అభివర్ణించారు. నేటి విద్యార్థులు ఆమెను స్పూర్తిగా తీసుకోవాలని ఆయన అన్నారు. అమె చిత్రపటానికి పుష్పమాలలు వేసి ఘనంగా నివాలు అర్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అఖిల భారతీయ జంగం సమాజ్ డైరెక్టర్ బాబాయప్ప విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.వి. సుబ్బరాజు, ఉపాధ్యాయులు థామస్, దయనంద్, శోభ, ప్రసాద్‌రావు, దీపక్, శంకర్‌గౌడ్ విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులను అందిస్తున్న బాబాయప్ప



గ్రామ సభలు నిర్వహిస్తున్న దృశ్యం

కొనసాగుతున్న గ్రామ సభలు

బోధన్ రూరల్, జనవరి 3, మనం న్యూస్ ః బోధన్ మండలంలోని నాగన్‌పల్లి, కుమ్మన్‌పల్లి, హున్సా, ఖాజాపూర్ గ్రామాలలో బుధవారం రోజున గ్రామ సభలు నిర్వహించారు. ఈ గ్రామ సభలకు గ్రామల సర్పంచ్‌ల ఆద్వర్యంలో నిర్వహించారు. గ్రామ ప్రజలు 14 ఆర్ధిక సంఘ నిధులతో గ్రామాల లో ఏ పనులు నిర్వహించారని గ్రామ ప్రజలు సర్పంచ్‌లను కోరారు. అనంతరం గ్రామలలో త్రాగునీరు, పారిశుద్యం పలు సమస్యలు ఆయా గ్రామ సర్పంచ్‌ల దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే సమస్యలు పరిష్కారించాలని గ్రామ సర్పంచ్‌లు ఇట్టి విషయంపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయా గ్రామస్థులకు హామిచ్చారు.

బాలిక ఆత్మహత్యా ప్రయత్నం

నిజామాబాద్ క్రైం, (ఎడపల్లి): జనవరి 3 మనంన్యూస్: ఎడపల్లి గ్రామానికిచెందిన ఆర్. సాయిలు కూతురు సరిత (19) మంగళవారం రాత్రి ఇంటి వద్ద కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య ప్రయత్నం చేశారు. 80శాతం కాలిన గాయాలతో నిజామాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎడపల్లి ఎస్సై టాటాబాబు తెలియజేశారు. యువత మానసిక, శారీరక పరిస్థితి బాగా లేక ఆత్మహత్య ప్రయత్నం చేసినట్లు ఎస్సై టాటా బాబు తెలిపారు.

టి.పి.యు.ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలండర్ ఆవిష్కరిస్తున్న దశ్యం

బోధన్ రూరల్, జనవరి 3, మనం న్యూస్ ః బోధన్ మండల విద్యావనరుల కేంద్రంలో బుధవారం రోజున ఎంఇవో శాంతకుమారి చేతుల మీదుగా టి.పి.యు.ఎస్ క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కర్నె శంకర్, జిల్లా నాయకులు కె.శివాజీ, సాయాగౌడ్, బ్రహ్మం, శంకర్, కృష్ణరెడ్డి, రమేష్, సంజీవ్, వెంటరత్నం, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

గర్భణీలకు పౌష్టికాహారంపై అవగాహన సదస్సు



పౌష్టికాహారంపై అవగాహన సదస్సు

బోధన్ రూరల్, జనవరి 3, మనం న్యూస్ ః జాతీయ పౌష్టికాహారం రోజు సందర్భంగా బోధన్ మండలంలోని ఏరాజ్‌పల్లి గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో జాతీయ పౌష్టికాహారం రోజు సందర్భంగా అంగన్‌వాడి కేంద్రంలో గర్భిణి, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అదే విధంగా కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కెసిఆర్ కిట్టు గురించి ప్రతి గర్భిణీ స్త్రీలు తమ పేరు రిజిస్ట్రేషన్ చేసుకొని వారికి రావాల్సిన లబ్దిపొందాలని అన్నారు. ప్రతి గర్భిణి స్త్రీ ప్రభుత్వ ఏరియా ఆసుప్రతిలోనే ప్రసవం జరిగేలా చూడాలని అన్నారు. హెల్త్ సూపర్‌వైజర్ రవీంధర్, ఏ.ఎన్.ఎం జ్యోతి సావిత్రి , అంగన్‌వాడి కార్యకర్త పద్మ తదితరులు ఉన్నారు.

దినఫలం (జనవరి 4)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

విందులు, వినోదాలకు ప్రాధాన్యం ఇస్తారు. ఉద్యోగంలో జీతభత్యాలు పెరిగే అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలకు సంబంధించి గ్రీన్‌సిగ్నల్ లభిస్తుంది. సంతానం నుంచి శుభవార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఆదాయానికి లోటు ఉండదు. ఖర్చులు పెరుగుతాయి. ఉద్యోగంలో అదనపు బాధ్యతలు మీద పడతాయి. ప్రమోషన్ ఊరిస్తుంది. కోర్టు కేసు వాయిదా పడుతుంది. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులు ఎదురవుతాయి.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

కొన్ని ముఖ్యమైన పనులు నెమ్మది మీద పూర్తవుతాయి. దూర ప్రాంతాల్లో ఉన్న సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. ఉద్యోగంలో బాధ్యతలు పెరుగుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఉద్యోగంలో బదిలీకి అవకాశం ఉంది. ఆదాయానికి లోటు ఉండదు కానీ ఖర్చులు పెరుగుతాయి. బంధువులు ముఖం చాటేస్తారు. ఆరోగ్యం జాగ్రత్త వహించాలి. తల్లి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. ప్రేమలకు ఇంకా సమయం ఉంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

ఆదాయం తగ్గే సూచనలున్నాయి. స్థాన చలనానికి అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమలకు మాత్రం ఇది సమయం కాదు. జీవిత భాగస్వామి ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. ఉద్యోగంలో పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

కోర్టు కేసులు మీకు అనుకూలంగా పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. కుటుంబ సభ్యులతో వాదోపవాదాలకు దిగకండి. ప్రేమ వ్యవహారాలకు అడ్డంకులు తొలగిపోతాయి. పెళ్లి సంబంధం కుదిరే అవకాశం ఉంది.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

స్నేహితులు మిమ్మల్ని పొగిడి పని చేయించుకుంటారు. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలించవచ్చు. ఆర్థికంగా సమయం అనుకూలంగానే ఉంది. ప్రమోషన్ మీద బదిలీ అయ్యే అవకాశం ఉంది. ఇల్లు కొనాలనుకుంటారు.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

బంధువుల రాకపోకలు ఎక్కువవుతాయి. శుభకార్యాల్లో పాల్గొంటారు. విహార యాత్రకు ప్లాన్ వేస్తారు. ఆదాయానికి తగ్గట్టుగా ఖర్చులు పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాల్లో తొందరపాటు తగదు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఆదాయం పెరిగే సూచనలున్నాయి. ఉద్యోగంలో మార్పునకు ప్రయత్నం చేస్తారు. సమీప బంధువుల మాటలు మిమ్మల్ని బాధిస్తాయి. ప్రమోషన్ రావడానికి అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగవచ్చు. ప్రేమలకు దూరంగా ఉండండి.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఖర్చులు తగ్గించుకుని పొదుపు చేయడానికి ప్రయత్నిస్తారు. ఉద్యోగం మారడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టవచ్చు. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. తిప్పట ఎక్కువవుతుంది. పని భారం పెరుగుతుంది.

కుంభం (ధనిష్ట 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

ఆదాయం పెరుగుతుంది. ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తారు. ఆర్థిక సమస్యల నుంచి బయటపడతారు. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగుతాయి. పిల్లలు మిమ్మల్ని ఆనందోత్సాహాల్లో ముంచెత్తుతారు. ప్రేమలు ఫలిస్తాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ఖర్చులు పెరుగుతాయి. పై అధికారుల ప్రశంసలు పొందుతారు. ఆరోగ్యం జాగ్రత్త. పిల్లల నుంచి సమస్యలు ఎదురవుతాయి. దూర ప్రయాణాలకు సిద్ధమవుతారు. ప్రేమలు ఒక కొలిక్కి వస్తాయి. వ్యాపారులకు బాగుంది.

ఘనంగా సావిత్రిబాయి పూలె 187వ జయంతి

కామారెడ్డి ప్రతినిధి, జనవరి 3 మనంన్యూస్: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు గల ఉన్న సావిత్రిబాయి పూలే విగ్రహానికి 187వ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రజా సంఘాల ఐక్యవేదిక టీమాస్ ఫోరం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. ఈ సందర్భంగా టీ మాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు 24వ వార్డు కౌన్సిలర్ కె. రేణుక మాట్లాడుతూ భారతదేశంలో ఆడవారు వంట గదికే పరిమితమైన రోజుల్లో ఆడవారు కూడా చదువుకోవాలని ఉద్దేశ్యంతో ఎన్నో అవమానాలు అనుభవించి చదువు నేర్చుకున్న మొట్టమొదటి మహిళ సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఆమె చదువుకోవడమే కాకుండా ఆమె ఇంటిని బడిగా మార్చేసి బాలికలకు అందరికి చదువు నేర్పే మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలిగా మారిందన్నారు. కావున సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళ దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో టీమాస్ జిల్లా చైర్మన్ పుట్ట మల్లిఖార్జున్, స్టీరింగ్ కమిటిసభ్యులు కె. చంద్రశేఖర్, సిద్ధరాములు, సబిత, క్యాతం, సిద్దరాములు, జగన్నాధం, అరుణ్‌కుమార్, కొత్తపల్లి, మల్లయ్య, గణేష్ నాయక్, శివరాములు, దేవులు, భారతి, శైలజ, రాజనర్సు, రవి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



సావిత్రిబాయి విగ్రహానికి పూలమాలలువేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

వ్యక్తిగత మరుగుదొడ్లపై ఊట్‌పల్లి గ్రామంలో విచారణ


గ్రామంలో విచారిస్తున్న విజిలెన్స్ అధికారి శ్రీహరి

బోధన్ రూరల్, జనవరి 3, మనం న్యూస్ : బోధన్ మండలంలోని ఊట్‌పల్లి గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లపై భారీ కుంభకోణం జరిగిందంటు గత వారం రోజులుగా వస్తున్న సమాచారం మేరకు జిల్లా విజిలెన్స్ అధికారి శ్రీహరి బుధవారం రోజున గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకున్నా వారి ఇంటి వద్దకు వెళ్లి విచారణ జరిపినట్లు ఏపివో రాజేశ్వర్ తెలిపారు. ఇట్టి విషయంపై గ్రామంలో వ్యక్తి గత మరుగుదొడ్ల విషయంలో జాప్యం జరిగిందా లేదా అసలు విషయం బయటకు రాలేదు. కాని జిల్లా స్థాయి అధికారి మాత్రం సమగ్ర సర్వే నిర్వహించి అవినీతికి పాల్పడిన వారిపై చటరీత్య చర్యలు తప్పవని కాని సర్వేలో ఏమి తేలిందో బయటకు రాలేదని ఆయన తెలిపారు. జిల్లా స్థాయి అధికారి మాత్రం గ్రామంలో సర్వే చేసినట్లు ఆయన తెలిపారు.

స్వచ్ఛ సర్వేషన్‌పై అవగాహన

బోధన్ , జనవరి 3 మనం న్యూస్ : బోధన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం రోజున స్వచ్చ సర్వేషన్ స్వచ్చ బోధన్‌పై అవగాహన కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ స్వామినాయక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళ సంఘాల ప్రతినిధులు మహిళ సంఘాలతో స్వచ్చతపై అవగాహన సమావేశాలు నిర్వహించాలని పట్టణంలోని ప్రతి వార్డులో ఆయా స్వయం సహాయక సంఘాలు పట్టణంలోని మహిళలను చైతన్యవంతం చేయాలని వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు కృషి చేయాలన్నారు. మలమూత్ర విసర్జనలు బహిరంగ ప్రదేశాలలో వెళ్లకుండా అవగాహన కల్పించాలని అన్నారు. పట్టణంలోని వివిధ వార్డులలో రెండు రోజులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ నెల 8వ తేదిన ఢీల్లి నుండి ప్రత్యేక బృందం వస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట డి.ఇ శివనందం, ఐకెపి శ్రీనువాస్, మహిళ సంఘాల ప్రతినిధులు ఉన్నారు.


అవగాహన కల్పిస్తున్న కమిషనర్

జనవాసల మధ్య పందుల స్వైర్వవిహారం



ఎడపల్లి, జనవరి 3, మనం న్యూస్: ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో పందుల బెడద ఎక్కువైంది. జనవాసల మధ్య పందులు స్వైర్యవిహారం చేస్తే ప్రజలను గాయాలపాలు చేస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన నీలం చిన్న లక్ష్మి, కమ్మరి శారదలు బుధవారం పందుల దాడిలో తీవ్ర గాయలపాలయ్యారు. వారిని స్థానికులు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో ఓ తేగకు చెందిన వారు పందులను జనవాసల మధ్యనే పెంచుతున్నారని వాటి వల్ల దోమల బెడద ఎక్కువైందన్నారు. ఈ విషయమై గ్రామ పంచాయతీ కార్యాలయంలో, మండల పరిషత్ కార్యాలయంలో, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కూడా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అయిన అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో జనవాసల మధ్య పందుల పెంపకంతో చుట్టు ప్రక్కల వారికి దుర్గంధంతో వాంతులు అవుతున్నాయన్నారు. ఇకనైన అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఉద్యమకారులపై ఉక్కుపాదం



నినాదాలు చేస్తున్న ఎమ్మార్పీస్ నాయకులు

కామారెడ్డి ప్రతినిధి, జనవరి 03, మనం న్యూస్ : ఎస్సీ ఎ బి సి డి వర్గీకరణ సామాజిక ఉద్యమం ఎస్సీ వర్గీకరణ జరగడం ద్వారా ఎస్సీలలో వుండే 59 ఉపకులకు సమన్యాయం జరుగునని రాజేశ్వర్ మాదిగ గత 24 సంవత్సరాల వర్గీకరణ సామాజికంగా కొనసాగుతున్నప్పటికి ఉద్యమాలతో సాధించుకున్న తెలంగాణలో ఏ ఉద్యమాన్ని కూడా రోడ్లపై రాకుండా అక్రమ అరెస్టులు, పోలీస్ కస్టడిలు కొనసాగుతునే వున్నవని, పరాయి పాలకులు రాష్ట్రాన్ని ఉద్యమాలు చేయడానికి తావిచ్చిండ్రని, సామాజికంగా ఉద్యమిస్తున్న మందకృష్ణ మాదిగను బేషరత్తుగా విడుదల చేయాలని, గత డిసెంబర్ 18న అక్రమ అరెస్టులు చేసిన ఎమ్మార్పిస్ ఉద్యమకారులపై పెట్టిన కేసులు బేషరతుగా ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో వర్గీకరణ బిల్లు పెడ్తమని మాట తప్పిన బిజెపి ఇప్పటికైన నడుస్తున్న పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ, ఎబిసిడి వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సిఎం కెసిఆర్ అధ్వర్యంలో అఖిల పక్షాన్ని ఢిల్లికి తీసుకెళ్లాలని లేదా ఎంత మందితో అఖిల పక్షాన్ని నియమిస్తారో బహిరంగ ప్రకటన విడుదల చేయాలని ఆయన అన్నారు. ఎమ్మార్పిస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగను పార్టీ జాతీయ కార్యాలయంలో అక్రమ అరెస్టును ఖండిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త నిరంకుశ పాలనను విడనాడాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆర్.బాగయ్య, కొత్తపల్లి యాదగిరి, నిమ్మ బాల్‌రాజ్, సుద్దాల లింగం, భూపల్లి సాయిలు, సాయిలు, రమేష్, లక్ష్మణ్, రవి, పెంటన్న, మద్దికుంట రాజు, తదితరులు పాల్గొన్నారు.

187వ జయంతి అధికారికంగా నిర్వహించాలి



చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఏఐఎస్‌ఎఫ్ నాయకులు

కామారెడి ప్రతినిధి, జనవరి 03, మనం న్యూస్‌: స్థానిక ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఘనంగా సావిత్రిబాయి పూలే 187వ జయంతి నిర్వహించడం జరిగింది. ఈ జయంతిని ఉద్దేశించి మాట్లాడుతూ ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెలిమెల భానుప్రసాద్ మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే సిగ్గు చేటు అని అన్నారు. సావిత్రిబాయి పూలే అంటే ఈ రోజు ప్రభుత్వం అధికారంగా నిర్వహించకపోవడం సిగ్గు చేటు అని అన్నారు. సావిత్రిబాయి పూలే అంటే విద్యార్థులకు ఇంకా తెలియకపోవడం బాధకరం అ రోజుల్లో ఆమె చదువు చెప్పడానికి వెళ్లే దారిలో కొందరు ఒర్వలేని వారు ఆమెపై పేడతో దాడి చేశారు. అయిన కూడా ఆమె మహిళల కోసం వారి మార్పు కోసం విద్యార్థులుగా వేలాది మందిని తీర్చిదిద్దిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో సరస్వతి విగ్రహం కాదు, సావిత్రిబాయి పూలే కావాలని, స్కూల్‌లో, కళాశాలలో ఆమె స్ఫూర్తి తీసుకోవాలని అన్నారు. వెనుకబడిన వారిని ఎంతో మందిని అన్ని రంగాలలో ముందు ఉండడం పూలే చదువుతో ముందుకు నడిపించింది. ఇప్పటికి రోజు రోజుకు మహిళలపైన దాడి జరగడం సిగ్గు చేటని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ ఓల్లధ్యక్ష, కార్యదర్శులు, ముదాం ప్రవీణ్, చీమర్ల సుధీర్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు సిహెచ్.నరేష్, డి. నరేష్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా నాయకులు సందీప్, భాస్కర్, ప్రేమ్ లు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం



అదృశ్యమైన యాసీన

ఆర్మూర్ ప్రతినిధి, జనవరి 3, మనం న్యూస్: ఆర్మూర పట్టణం రంగాచారినగర్‌కు చెందిన ఆర్మూర్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసింది. తన పెద్ద కూతురు సబేదబేగం చనిపోవడం వల్ల ఆమె కూతురు ఎండి యాసీన (17) ఇంటి వద్ద ఉంటుంది. యాసీన ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుంది. డిసెంబర్ 31వ తేదీన 2017 రోజున ఉదయం 5 గంటలకు వెళ్లి నేను, నా భార్య పనికి వెళ్లి వచ్చి చూసే సరికి నా మనుమరాలు లేదు. చుట్టు పక్కల, బంధువుల ఇళ్లలో అంత వెతికిన జాడ తెలియలేదు. బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌హెచ్‌వో సీతారాం తెలిపారు.

గుత్ప లిఫ్ట్ ఇరిగేషన్ ఎక్స్‌టేషన్ గ్రామాలకు లైన్ క్లీయర్

ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

ఆర్మూర్ ప్రతినిధి, జనవరి 3 మనంన్యూస్: ఆర్మూర్ నియోజకవర్గ పరిధిలోని అంకాపూర్, ఆడిమామిడిపల్లి, మదన్‌పల్లి, రాంచంద్రపల్లి, ఒడ్యాట్‌పల్లి, అమ్రాద్, మానిక్‌భండార్, గుత్ప, చిన్నాపూర్ గ్రామాలలో ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి భారీనీటిపారుదల శాఖ మంత్రి హరీష్‌రావుకు వినతిపత్రం సమర్పించారు.

దీనికి స్పందించి ప్రభుత్వం వెంటనే పనులు ప్రారంభించడానికి జీవో విడుదల చేసింది. తాను కోరగానే లిఫ్ట్ ఇరిగేషన్ ఎక్స్‌టేషన్‌కు మంజూరు చేసిన మంత్రి హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రత్యేక ఇంక్రిమెంట్‌కు హర్షం

మోర్తాడ్, జనవరి 3 మనం న్యూస్: వ్యవసాయ రంగానికి నిరంతర విద్యుత్‌ను అందించడానికి సహకరించిన విద్యుత్ సంస్థ ఉద్యోగులకు ప్రత్యేక ఇంక్రిమెంట్ ప్రకటించినందుకు సీఎం కెసిఆర్ గారికి మోర్తాడ్ సబ్‌డివిజన్ పరిధిలో గల విద్యుత్ సిబ్బంది సీఎంకె చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ అశోక్, ఏఈలు నరేష్, శివ, అశోక్ , శ్రీనివాస్, రవీందర్, ఏవో రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణంకు నిధుల మంజూరు



ఇందల్‌వాయి, జనవరి 3 మనంన్యూస్: ఇందల్‌వాయి మండల పరిధిలోని గన్నారం గ్రామానికి చెందిన మెగ్యానాయక్ తండాకు బిటి రోడ్డు మరమ్మత్తులకు నిధులు మంజూరు చేసినట్లు తెరాస నాయకులు తెలిపారు. అనంతరం తెరాస మండలాధ్యక్షులు కిషన్ మాట్లాడుతూ మెగ్యానాయక్ తండా రోడ్డు నిర్మాణమునకు ఎమ్మెల్యే కోటా కింద 65లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని తెలుపుతూ ఈ నిధులు మంజూరికి కృషి చేసిన ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లావణ్యదాస్, ఉపసర్పంచ్ నాగెల్లి గంగారాం, ఎంపిటిసి హుస్సేన్, మోహన్, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీలో గ్రామ సభ

బాల్కొండ, జనవరి 3 మనం న్యూస్: బాల్కొండ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో ప్రతీ మూడు నెలకోసారి నిర్వహించే గ్రామసభ బుధవారం ఉదయం 10 గంటల గ్రామ పంచాయతీలో సర్పంచ్ తౌటు గంగాధర్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆదాయ, వ్యయాలను వినిపించారు. అలాగే గ్రామంచాయతీలో ఇంటి పన్నులు వసూలు చేయాలని, గ్రామంలోని సమస్యలు పరిష్కరించాలని గ్రామ సభలో వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వినోద్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి

బాల్కొండ, జనవరి 3 మనంన్యూస్: బాల్కొండ మండల కేంద్రంలోని మహిల బీసీ హాస్టల్‌లో బుధవారం ఉదయం 8 గంటలకు సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించి విద్యార్థులకు పండ్ల పంపిణీ చేశారు. బీజేపీ బీసీసెల్ మోర్చ అధ్యక్షుడు బుస్సాపూర్ శంకర్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి బీసీలకు అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన వ్యక్తి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి తెలు నరేష్, అరుణ్, శేఖర్, శ్రీనివాస్, మోహన్, సాయితేజ, తదితరులు పాల్గొన్నారు.

12న మండల సమావేశం

బాల్కొండ, జనవరి 3 మనం న్యూస్: బాల్కొండ మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 12వ తేదీన నిర్వహించే మండల సర్వసభ్య సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అందరు రావాలని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయానికి రావాలని ఎంపీడీవో సంతోష్‌కుమార్ తెలిపారు.

జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం

బాల్కొండ, జనవరి 3 మనంన్యూస్: బాల్కొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం ఇవ్వాలని ఎంపీ కవిత, కలెక్టర్, డీఈవో ఆదేశించారు. అనంతరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ తౌటు గంగాధర్ అల్పాహారం కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ జగన్, టీఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు లింగాగౌడ్, హెచ్ఎం సీతాయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల సంత..







నవిపేట్, జనవరి 03, మనం న్యూస్ : ఆదాయం ఎక్కువ, వసతులు తక్కువ, దళారి వ్యవస్థను ఆరికట్టాలని, నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరించే అధికారులు, దక్షణ భారత దేశంలో అతి పెద్ద సంత నవిపేట్ మేకల సంత ఒకటి, ఉత్తర, దక్షణ తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాల నుండి వివిధ రాష్ట్రాలకు చెందిన వ్యాపారస్తులు ఈ మేకల కొనుగోళ్లు, అమ్మకాలకై వ్యాపారస్తులు రావడం జరుగుతుందని, ముం దుగా ఈ మేకల సంతను సాటాపూర్ గ్రామంలో నిర్వహిం చేవారు కాని 1995 సంవత్సరంలో మేకల వ్యాపారస్తులకు, కటికే సంఘం నాయకులకు సాటాపూర్ గ్రామస్తులకు మధ్యలో ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించడంతో ఎట్టి పరిస్థితుల్లో సాటాపూర్‌లో మేకల సంతను నిర్వహించేదే లేదు అంటు సంతను అదే సంవత్సరం 1995లో నవిపేట్ తరలించడం జరిగిందని, నవిపేట్‌లో మేకల సంతను నిర్వహిస్తున్నప్పటికి ఈ మేకల సంతపై సాటాపూర్ గ్రామస్తులు హైకోర్టు 1997లో పిటిషన్ వేశారు. అప్పటి నుండి సంత వ్యవహారం కోర్టులో కొనసాగతుండడంతో నవిపేట్ జిపి అధికారులు అనధికారికంగా వేలం పాట నిర్వహించే వారు. కాని చాల కాలం తరువాత హైకోర్టులో సాటాపూర్ గ్రామస్తులు వేసిన పిటిషన్‌ను కొట్టివేశారు.దాంతో మేకల సంత నవిపేట్ గ్రామ పంచాయతీ వారు అధికారికంగా నిర్వహించాల్సి వచ్చిం ది. నవిపేట్‌లో 22 సంవత్సరాలుగా ఈ మేకల సంతను నిర్వహిస్తున్నప్పటికి ఈ సంత మాత్రం సమస్యల వలయంగా తయారైంది.

ఎక్కడ చూసిన దుర్గంధభరితంగా మారిపోయిం ది. సరైన పార్కింగ్ స్థలం లేకపోవడం వలన వ్యాపారస్తులు, వాహనదారులక తీవ్రమైన ఇక్కట్లు ఏర్పడడం జరుగుతోంది. వాహనదారులు తమ వాహనాలను రహదారికి ఇరు వైపులా నిలపడంతో ట్రాఫిక్‌కు తీవ్కర అంతరాయం ఏర్పడి రోడ్డు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. బస్టాండ్ ప్రాంగణంలో వాహనాలను నిలపడం వలన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

మేకల సంతలో సరైన వసతులు లేక వ్యాపారులు నానా అవస్థలు పడుతున్నారు. సంతకు ఒక రోజు ముందు మేకలను అమ్మకానికి తీసుకొచ్చే వ్యాపారస్తులకు రాత్రివేళలో రక్షణ లేకుండా పోయింది. తాగు నీరు, మరుగుదొడ్లు లేకపోవడం, పశువులు తాగడానికి కనీసం నీటి తొట్టెలు కూడా లేకపో వడంపై వ్యాపారస్తులు అధికారులపై మండిపడుతు న్నారు. అంతే కాకుండా గ్రామ పంచాయతీకి ఈ సంత ద్వారా లక్షల్లో ఆదాయం ఉన్నప్పటికి వసతులు మాత్రం నామమాత్రంగా ఉన్నాయి. అవి వ్యాపారస్తులు ఆవేధన వ్యక్తం చేశారు. అదే విధంగా ఈ సంతలో దళారి వ్యవస్థ ఎక్కువగా ఉందని, గుత్తేదారులు వ్యాపారస్తుల నుండి అధిక మొత్తంలో వసూళ్ల చేయడం జరుగుతుందని వ్యాపారస్తులు తెలిపారు.

ఈ దళారి వ్యవస్థను ఆరికట్టాలని వ్యాపారస్తులు కోరు తున్నారు.

సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలు



చిత్రపటానికి పూలమాల వేసి నివాలు అర్పిస్తున్న దృశ్యం

ఎడపల్లి, జనవరి 03, మనం న్యూస్: ఎడపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో ఎమ్మార్పిస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సహాంతో ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలైందని ఈ విద్యకై స్వంతంగా దేశంలోనే మొదటిసారిగా మహిళ పాఠశాలను ఏర్పాటు చేసిన ఘనత సావిత్రిబాయి పూలేకు దక్కిందన్నారు. దేశంలో మొదటి మహిళ ఉపాధ్యాయురాలిగా ఖ్యాతి గడిచిందన్నారు. సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా జనవరి 3వ తేదిన జాతీయ మహిళ ఉపాధ్యాయుల దినోత్సవంగా నిర్ణయించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిస్ నాయకులు బల్లా సురేష్, చెవుల సాయిలు, రాజశేఖర్, లక్ష్మణ్, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

తహాసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీస్ నాయకుల ధర్నా

నవిపేట్, జనవరి 03, మనం న్యూస్: ఎమ్మార్పిస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ అరెస్టుకు నిరసనగా ఎడపల్లి మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం ముందు బుధవారం ఎమ్మార్పిస్ నాయకులు ధర్నా చేశారు. అనంతరం తహాశీల్దార్ లతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పిస్ జిల్లా అధికార ప్రతినిధి బల్లా సురేష్ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని, పార్లమెంటులో ఎస్సీ వర్గీక రణ బిల్లును ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిస్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిస్ నాయకులు బల్లా సురేష్, చెవుల సాయిలు, రాజశేఖర్, లక్ష్మణ్, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.



శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణోత్సవం



స్వామివారి కళ్యాణంలో పాల్గొన్న కృష్ణమూర్తి దంపతులు

సిద్దిపేట, జనవరి 3, మనం న్యూస్ ప్రతినిధిః శ్రీ రామరాజు రావిచెట్టు హనుమాన్ దేవాలయంలో బుధవారం పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవం వైభవంగా జరిగిందని శ్రీమాన్ వైద్యకృష్ణమాచార్యులు అన్నారు. ఉదయం 5 గంటలకు అభిషేకం, తిరుప్పావై సేవా కాలం, 11 గంటలకు కళ్యాణం జరిగాయన్నారు. రామరాజు హనుమాన్ మహిళా గోష్టి ఆధ్వర్యంలో పారాయణం, చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ జరిగాయన్నారు. కైంకర్యంలో ఉప్పల కృష్ణమూర్తి పద్మ దంపతులు పాల్గొన్నారు.

నోబుల్ యూత్ ఆధ్వర్యంలో పీఎసీయస్ సీఈఓ సర్దార్‌కు ఘనంగా సన్మానం



అభినందన మాల జ్ఞాపికను అందచేస్తున దృశ్యం

రేగోడ్ , జనవరి 3 , మనం న్యూస్ , మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుదవారం నోబుల్ యూత్ ఆధ్వర్యంలో పిఎసియస్ సిఈఓ సర్దార్ పటేల్‌కు ఘనంగా పూలమాల శాలువాలతో సన్మానం చేసిన అనంతరం అభినందన మాల జ్ఞాపికను అందచేశారు.ఈ సందర్భంగా నోబుల్ యూత్ భాద్యులు సుమన్ , పూర్ణ చందర్ , వినయ్ , జగదీష్ ,దత్తులు మాట్లాడుతూ ఉద్యోగ రిత్యా చేసిన సేవలే గుర్తింపునిస్తాయని సిఈఓ సర్దార్ పటేల్ తన విధి నిర్వాహణలో ప్రజలకు ఎన్నో సేవలు అందించి అందరి మన్ననలు పోందిన గొప్ప వ్యక్తి అన్నారు.పదవి విరమణ అనేది ప్రది ఉద్యోగికి సహజమే అన్నారు.ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ రాణాప్రతాప్ సింగ్ , ఎంపిడిఓ బస్వనప్ప , ఎంఈఓ అశోక్ రావు , సర్పంచ్ సునిత , నాయకులు నారాయణ , హనుమంతు , నోబుల్ యూత్ భాద్యులు అమృత్ చందర్ , దర్మచందర్ , కె.మహేష్ , సతీష్ అమర్ , పరశురాం గౌడ్ , లింగరాజు , పి.చంద్రకాంత్ , ఎం.రాజు తదితరులు పాల్గోన్నారు.



సన్మానం చేస్తున్న దృశ్యం

6, 7న ఇర్ఫానిదర్గా ఉర్సు ఉత్సవాలు

• అఖిలభారత కవి సమ్మేళనం • మౌలాన్ అల్‌హబ్ అహ్మద్ బిన్ ఉమర్ ఇర్ఫాన్ అలి షా బందానవాజి దర్గా లో ఉత్సవాలు








సంగారెడ్డి, జనవరి 3, మనం న్యూస్:

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి శివారులోని శిశుమందిర్ ముందు గల ఇర్ఫాని దర్గా 15వ ఉర్సు ఉత్సవాలు జనవరి 6, 7 నుండి ప్రారపంభం కానున్నాయి. మౌలన్ అల్‌హజ్ హబీబ్ అహ్మద్ బిన్ ఉమర్ ఇర్ఫాన్ అలి షా బందానవాజి తన 108 సంవర్సాల జీవిత హయామలో ఎందరికో సన్మార్గాము నీతీ, నిజాయితి, మోక్షం, భక్తి ఆరాధన భోదించారు. చాలమంది జీవితాలను దశాదిశా నిర్ధేశించారు. గమ్యం మానవుడు మానువుని జన్మ కర్తవ్యం సమాజం నైతిక విలువలు ఇతరుల పట్ట సత్ప్రవర్తన లేని వారకి నీడ కల్పించడం లాంటి మర్గాల ద్వారా భక్తులు తమ కష్టాలు, కోర్కేలు, మొక్కులు తీర్చుకొనేవారు. ప్రతి సంవత్సరము జరిగే ఉర్సు ఉత్సవాలలో కులమతాలకు అతీలంగా వారీ వారీ మొక్కులు తీర్చుకోవడం జరగుతుంది. మహారాష్ట్ర, కర్ణాటక, నాందెడ్, బీదర్, బస్మత్, పర్భని, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, సిద్ధిపేట, హైదరాబాద్ ప్రాంతాలలో మౌలాన్ అల్‌హబ్ అహ్మద్ బిన్ ఉమర్ ఇర్ఫాన్ అలి షా బందానవాజి భక్తులు ఉన్నారు. వారు కూడా ఉర్సు ఉత్సవాలలో పాల్గోనడం జరుగుతుంది. ఈ నెల 6వ తేది నాడు స్థానిక జామీయ మజీద్ జిల్లా జైలు దర్గర నుండి సంగారెడ్డి ప్రధా న రహ దారుల గుం డా గంధం ఊరేగింపుగా వెళ్ళి ఇర్ఫాని దర్గా గంధారాధన కార్యక్రమము జరుగుతుంది. తదనంతరం రాత్రి 9 గంటలకు దర్గ ప్రాంగణంలో అఖిల భారత కవి సమ్మేళనము దీనికి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ప్రముఖ కవుఉల డా. మాజిద్ దేవ్‌బంది (ఢిల్లీ), మీసం గోపాల్ పురి (మధ్యప్రదేశ్), జలాల్ మైకష్ (భోపాల్), అక్బర్ తాజ్ (యం.పి, మధ్యప్రదేశ్), జమీల్ సాహి (మాలెగావ్), ఫిరోజ్ రషీద్ (నాందెడ్), వలి మహమ్మద్ జాహెద్ హరియాన్వి (హర్యాణ), ఫయాజ్ అలి సికిందర్ (సంగారెడ్డి), మహమ్మద్ సాబెర్ (బస్మత్) లు ఈ ఉర్సులో పాల్గొంటారు. ఈ నెల 7వ తేది నాడు సాయంత్రం దీపారాధన, మహిఫిలే సమా (ఖవ్వాలి), అన్నదానము జరుగును.

ఈ రెండు రోజుల కార్యక్రమములో వివిధ దర్గాల ఫీఠాధిపతులు, ప్రజలు, భక్తులు కులమతాలకు అతీతంగా భక్తి శ్రద్ధలతో వేల సంఖ్యలో పాల్గోంటారని చెప్పారు. ఇర్ఫాని దర్గా కమిటి నిర్వాహకులు సజ్జాద్ నషీన్ (పీఠాధిపతి) హకిమ్ ఉమర్‌బిన్ అహ్మద్ తెలిపారు. ఈ ఇర్ఫాని దర్గా ఉర్సు ఉత్సవాలకు ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసి ఆశీర్వచనాలు పొందాలని ఇర్ఫాని ఉర్సు కమిటి కోరారు.











మైనార్టీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

• జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన మైనార్టీ నాయకులు • టీపీసీసీ మైనార్టీ విభాగం వైస్ చైర్మన్ వహీద్‌ఖాన్



సిద్దిపేట టౌన్, జనవరి 3, మనం న్యూస్: ముస్లింల అభ్యున్నతికి పాటుపడుతామని గొప్పలు చెప్పుకుంటున్న తెరాస ప్రభుత్వం పథకాల అమలులో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మైనార్టీలను ఇబ్బందులకు గురిచేస్తుందని టిపిసిసి మైనార్టీ విభాగం వైస్ చైర్మన్ వహీద్‌ఖాన్ ఆరోపించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో మైనార్టీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటు వేసిన ప్రతి ఒక్కరు షాదీముబారక్ పథకానికి అర్హులని చెప్పి అమలు విషయంలో మాత్రం లబ్ధిదారులను ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుతూ షాదీ ముబారక్ చెక్కులను పెళ్ళిరోజు ఇవ్వకుండా సంవత్సరం తర్వాత ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారన్నారు. సిద్దిపేట, మెదక్,సంగారెడ్డి జిల్లాల్లో ముస్లింలకు కొత్త స్మశాన వాటికలకు స్థలం కేటాయించాలని, అలాగే ఉర్దూ 2వ అధికార భాషగా నిర్లక్ష్యంబారిన పడకుండా చూడాలన్నారు. సిద్దిపేట జిల్లాలో వక్ఫ్ బోర్డు స్థలాలు కబ్జాకు గురవుతున్నాయని,ఏ ఒక్క అధికారీ పట్టించుకోవడం లేదని, సర్వే నెంబ, 471, 1471, 1473 మిట్టపల్లి, గజ్వేల్ పరిసర ప్రాంతాల్లో కోట్ల రూపాయల వక్ఫ్‌బోర్డు ఆస్థులు ఉన్నాయని, వాటిని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలన్నారు. మూతపడ్డ ఉర్దూ కంప్యూటర్ సెంటర్‌లను తెరిపించాలని, మైనార్టీ కార్పోరేషన్ రుణాలను డైరెక్టు లోన్‌ల ద్వారా స్వయం ఉపాధి కొరకు మంజూరుచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ నాయకులు మహ్మద్ హుస్సేన్, సయ్యద్ మొహినొద్దీన్, ఆజాం హుస్సేన్, సయ్యద్ కలీమొద్దీన్, మోహినొద్దీన్, అజీమొద్దీన్, ఎండి ఖాజా, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

1792లో మొక్కలు నాటే శిక్ష విధించిన పాలకుడెవరు?

1. ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో గాంధీజీ తోపాటు పాల్గొన్న ఏకైక తెలుగు వ్యక్తి?
   1) వావిలాల గోపాలకృష్ణయ్య
   2) తెన్నేటి విశ్వనాథం
   3) అయ్యదేవర కాళేశ్వరరావు
   4) ఎర్నేని సుబ్రమణ్యం
2. కిందివాటిలో మార్కోపోలో రాసిన గ్రంథం?
   1) ఏనల్స్ హిస్టరీ ఆఫ్ రాజస్థాన్
   2) గైడ్ టు జాగ్రఫీ
   3) ది ట్రావెల్స్ 4) నేచురల్ హిస్టరీ
3. ఏసియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్‌ను సర్ విలియం జోన్స్ ఎప్పుడు స్థాపించాడు?
   1) 1784 2) 1786
   3) 1788 4) 1792
4. ఉత్తర సర్కారులను ఆంగ్లేయులకు అప్పగించిన హైదరాబాద్ నిజాం ఎవరు?
   1) నిజాం అలీఖాన్ 2) సికిందర్‌ఝా
   3) మీర్ మహబూబ్ అలీఖాన్
   4) మీర్ ఉస్మాన్ అలీఖాన్
5. కిందివాటిలో సరైన జత ఏది?
   1) కాకినాడ బాంబు కేసు - ప్రతివాది వెంకట భయంకరాచారి
   2) సీతానగర ఆశ్రమం - తూర్పుగోదావరి
   3) చిదంబరం పిళ్లై - తిరునల్వేలి కేసు
   4) పైవన్నీ సరైనవే
6. పుదుచ్చేరి ప్రాచీన నామం?
   1) దేశీయకొండ పట్టణం
   2) వాలికొండాపురం
   3) బేతవోలు 4) రేవతీ ద్వీపం
7. ఎవరిని వివాహమాడడంతో ఇంగ్లండ్ రాజు రెండో చార్లెస్‌కు పోర్చుగీసువారు ముంబైను కట్నంగా ఇచ్చారు?
   1) కేథరిన్ 2) మేరీ
   3) ఇసబెల్లా 4) విక్టోరియా
8. పోర్చుగీసువారు గోవాను శ్రీకృష్ణదేవ రాయల సహాయంతో ఏ సంవత్సరంలో ఆక్రమించార?
   1) 1509 2) 1510
   3) 1515 4) 1527
9. గోండుల్లో నరబలిని నిషేధించిన భారతదేశ గవర్నర్ జనరల్ ఎవరు?
   1) లార్డ్ హెన్నీ హార్డింజ్
   2) చార్లెస్ మెట్‌కాఫ్
   3) లార్డ్ విలియం బెంటింక్
   4) లార్డ్ ఎల్లెన్‌బరో
10. భారత్‌లోనే తొలి మహిళా విశ్వవిద్యాలయాన్ని డి.కె.కార్వే ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
    1) 1914 2) 1916
    3) 1918 4) 1920
11. మొదటి రౌండ్ టేబుల్ సమావేశాన్ని ప్రారంభించినవారెవరు?
    1) రెండో చార్లెస్ 2) రెండో జేమ్స్
    3) ఐదో కింగ్ జార్జి 4) మొదటి చార్లెస్
12. పీష్వా పదవిని లార్డ్ హేస్టింగ్స్ ఏ సంవత్సరంలో రద్దు చేశారు?
    1) 1806 2) 1816
    3) 1818 4) 1822
13. ఆంధ్రలో ఉప్పుసత్యాగ్రహంలో అరెస్టయిన తొలి మహిళ ఎవరు?
    1) దుర్గాబాయి దేశ్‌ముఖ్
    2) మాగంటి అన్నపూర్ణమ్మ
    3) ఆచంట రుక్మిణీ లక్ష్మీపతి
    4) యామినీ పూర్ణతిలకం
14. కిందివారిలో బొబ్బిలి యుద్ధంతో సంబంధం లేనివారు?
    1) తాండ్ర పాపారాయుడు
    2) విజయరామరాజు
    3) బుస్సీ 4) రాబర్ట్ క్లైవ్
15. జైలులో ఉండి ఐఎన్‌సీ అధ్యక్షుడిగా ఎన్నికైనవారెవరు?
    1) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
    2) ఎ.సి.మజుందార్
    3) మోతీలాల్ నెహ్రూ
    4) చిత్తరంజన్‌దాస్
16. బాలశాస్త్రి జంబేకర్ స్థాపించిన పత్రిక ఏది?
    1) వృత్తాంతిని 2) దిగ్దర్శన్
    3) సోంప్రకాశ్ 4) వేద ప్రకాశ్
17. ఆచార్య వినోబాభావే భూదానోద్యమాన్ని పోచంపల్లిలో ఏ తేదీన నిర్వహించారు?
    1) 1950 ఏప్రిల్ 18
    2) 1951 మే 16
    3) 1950 మే 16
    4) 1951 ఏప్రిల్ 18
18. గాంధీ - ఇర్విన్ ఒప్పందం (1931 మార్చి5) ఎక్కడ జరిగింది?
    1) వారణాసి 2) పూణె
    3) వార్ధా 4) ఢిల్లీ
19. రాజసౌధముల నగరం అని దేన్ని పిలిచేవారు?
    1) ఉదయ్‌పూర్ 2) బొంబాయి
    3) జైపూర్ 4) కలకత్తా
20. హైదరాబాద్‌లో ఏర్పడిన తొలి ప్రజా ప్రభుత్వంలో హోంశాఖ మంత్రి ఎవరు?
    1) మెహదీ నవాజ్‌జంగ్
    2) వినాయకరావు కొరాట్కర్
    3) దిగంబరరావు బిందూ
    4) జి.ఎస్.మేల్కోటి
21. 1792లో మొక్కలు నాటే శిక్ష విధించిన పాలకుడెవరు?
    1) హైదరాలీ 2) టిప్పుసుల్తాన్
    3) నిజాం ఆలీఖాన్ 4) సలాబత్ జంగ్
22. వందేమాతరం ఉద్యమం సమయంలో 1907లో మద్రాస్ కేంద్రంగా ప్రారంభమైన బ్యాంక్ ఏది?
    1) యూకో బ్యాంక్ 2) ఆంధ్రా బ్యాంక్
    3) ఇండియన్ బ్యాంక్
    4) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
23. సర్ థామస్ మన్రో ఎక్కడ మరణించాడు?
    1) ఆదోని 2) ముండ్లపాడు
    3) లక్కిరెడ్డిపల్లి 4) పత్తికొండ
24. స్వరాజ్ అనే మాటను ఏ ఐఎన్‌సీలో మొదటగా ఉపయోగించారు?
    1) 1906 2) 1908
    3) 1909 4) 1910
25. యంగ్ బెంగాల్ ఉద్యమం ఏ సంవత్సరంలో ప్రారంభమైంది?
    1) 1824 2) 1826
    3) 1828 4) 1832
26. కిందివారిలో మహర్షి అనేది ఎవరి బిరుదు?
    1) మోతీలాల్ నెహ్రూ



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
హిస్టరీ

    2) బులుసు సాంబమూర్తి
    3) సి.రాజగోపాలాచారి 4) సి.ఆర్.దాస్
27. బెంగాల్ టైగర్ అని ఎవరిని పిలిచేవారు?
    1) రాబర్ట్ క్లైవ్ 2) లార్డ్ కారన్‌వాలీస్
    3) లార్డ్ జార్జ్ బార్లో 4) లార్డ్ వెల్లస్లీ
28. 1773 రెగ్యులేటింగ్ చట్టంలోని లోపాలను సవరిస్తూ చేసిన చట్టం ఏది?
    1) 1813 చార్టర్ చట్టం
    2) 1833 చార్టర్ చట్టం
    3) 1781 జుడికేచర్ చట్టం
    4) 1793 చార్టర్ చట్టం
29. అగ్రకుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా కర్సన్‌దాస్ ముల్జీ ఏ రాష్ట్రంలో పోరాటం చేశారు?
    1) ఒడిశా 2) గుజరాత్
    3) మహారాష్ట్ర 4) బెంగాల్
30. తీర్థయాత్రలపై పన్ను రద్దు చేసిన గవర్నర్ ఎవరు?
    1) మెట్కాఫ్ 2) ఆక్లాండ్
    3) ఎలెన్‌బరో 4) డల్హౌసీ
31. భారతదేశంలో విప్లవాల కేంద్రం అని పిలిచే ప్రాంతం ఏది?
    1) దండి 2) చంపారన్
    3) మీరట్ 4) కాన్పూర్
32. షాబందర్ అధికారి విధి?
    1) అంత:పుర విషయాలు
    2) విద్యా విషయాలు
    3) ఓడరేవు విషయాలు
    4) యుద్ధ విమానాలు
33. ఫ్రెంచ్‌వారు భారతదేశాన్ని ఏ సంవత్సరంలో వదిలివెళ్లిపోయారు?
    1) 1954 2) 1959
    3) 1961 4) 1962
34. శిశిరకుమార్ ఘోష్ అమృత్ బజార్ పత్రికను ఎక్కడి నుంచి ప్రచురించారు?
    1) కలకత్తా 2) మద్రాస్
    3) బొంబాయి 4) కాన్పూర్
35. యుద్ధాల్లో మరణించిన లేదా అంగవైకల్యం పొందిన బ్రిటిష్ సైనికుల సహాయార్థం ఏర్పాటు చేసిన నిధి?
    1) వెల్లస్లీ నిధి 2) బెంటింక్ నిధి
    3) మెట్కాఫ్ నిధి 4) క్లైవ్ నిధి
36. పూనా ఒప్పందం అంటే?
    1) షెడ్యూల్ కులాలవారి నియోజకవర్గాల్లో మార్పులు చేయకపోవడం
    2) షెడ్యూల్ కులాలవారి నియోజకవర్గాలను జనరల్‌గా మార్పు చేయడం
    3) జనరల్ నియోజకవర్గాల్లో కొన్నింటిని షెడ్యూల్ కులాలవారికి కేటాయింపు
    4) షెడ్యూల్ కులాలవారికి కేటాయించిన నియోజకవర్గాలను పూర్తిగా రద్దు చేయడం
37. కిందివాటిలో సరైన జత ఏది?
    1) యానాం - ఫ్రెంచ్
    2) గోవా - పోర్చుగీసు
    3) పులికాట్ - డచ్చి
    4) పైవన్నీ సరైనవే
38. స్వతంత్ర భారతదేశ తొలి గవర్నర్ జనరల్ ఎవరు?
    1) సి.రాజగోపాలాచారి
    2) లార్డ్ మౌంట్‌బాటన్
    3) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
    4) కె.ఎం.ఫణిక్కర్
39. వాస్కోడిగామాకు సమకాలీనుడైన ఢిల్లీ సుల్తాన్ ఎవరు?
    1) ఖిజిర్‌ఖాన్ 2) ముబారక్‌షా
    3) సికిందర్‌లోడి 4) ఇబ్రహీంలోడి
40. దాదాబాయ్ నౌరోజీ ఇంగ్లండ్‌లో స్థాపించిన సంస్థ ఏది?
    1) ది లండన్ ఇండియన్ సొసైటీ
    2) ఇండియన్ అసోసియేషన్
    3) ఇండియన్ పేట్రియాట్స్ సొసైటీ
    4) లండన్ పార్సీ సొసైటీ
41. అనిబిసెంట్ దివ్యజ్ఞాన సమాజ ప్రతినిధురాలిగా ఏ సంవత్సరంలో బాధ్యతలు చేపట్టారు?
    1) 1905 2) 1907
    3) 1910 4) 1912
42. పాలేరు అనే నాటకం రాసిందెవరు?
    1) ఎండ్లూరి సుధాకర్
    2) కత్తి పద్మారావు
    3) బొజ్జా తారకం 4) బోయి భీమన్న
43. ఉప్పు తయారీ, అమ్మకాలపై గుత్తాధిపత్యం పొందిన తొలి విదేశీయులు ఎవరు?
    1) పోర్చుగీసువారు 2) డచ్చివారు
    3) బ్రిటిషర్లు 4) ఫ్రెంచ్‌వారు
44. కిందివాటిలో సరికాని జత ఏది?
    1) ప్రపుల్ల చంద్రరాయ్ - బెంగాల్ కెమికల్ ఫ్యాక్టరీ
    2) కామన్‌వీల్ పత్రిక - అనిబిసెంట్
    3) ప్రాచ్య కళల అధ్యయన కేంద్రం - అవనీంద్రనాథ్ ఠాగూర్
    4) రిప్పన్ కళాశాల సాపన - డబ్ల్యూసీ బెనర్జీ
45. పోర్చుగీసువారితోపాటు క్రైస్తవ మత ప్రచారం కోసం భారత్ వచ్చిన వారెవరు?
    1) హ్యూజినాట్స్ 2) ప్యూరిటర్లు
    3) టాబరెట్లు 4) జెస్యూట్లు
46. మైకేల్ మదుసూధన్ దత్ ఏ భాషలో కవిత్వాన్ని వెలువరించారు?
    1) కన్నడం 2) బెంగాలీ
    3) పంజాబీ 4) ఒరియా
47. ఇంగ్లిష్‌వారిపై జిజియా పన్ను విధించిన మొగల్ రాజెవరు?
    1) మొదటి షా ఆలం
    2) బహదూర్‌షా జాఫర్
    3) ఔరంగజేబు 4) షాజహాన్
48. అమర్ సోనార్ బంగ్లా గీతాన్ని రాసినవారెవరు?
    1) మైకేల్ మదుసూదన్ దత్
    2) ముల్కరాజ్ ఆనంద్
    3) దీనబంధు మిత్ర
    4) రవీంద్రనాథ్ ఠాగూర్
49. ఇంగ్లండ్‌లో ఉన్న ఇండియన్ హౌస్ ఎవరి కార్యాలయం పేరు?
    1) ఎస్ఎ డాంగే 2) వి.డి.సావర్కర్
    3) దాదాబాయ్ నౌరోజీ
    4) శ్యాంజీ కృష్ణవర్మ
50. 1930లో ముస్లింలీగ్ వార్షిక సమావేశం ఎక్కడ జరిగింది?
    1) పాట్నా 2) అలహాబాద్
    3) లాహోర్ 4) ఢాకా
51. కలకత్తా చీకటి గది ఉదంతం నాటి (1756 జూన్ 20) బెంగాల్ గవర్నర్ ఎవరు?
    1) వర్సిట్టార్ 2) రాబర్ట్ క్లైవ్
    3) వాట్సన్ 4) డ్రేక్
52. కిందివాటిలో సరైన జత ఏది?
    1) రామ్‌గడ్ ఐఎన్‌సీ - 1940
    2) సేనాపతి బాపట్ - అభినవ భారతి
    3) ఓరుగంటి వెంకటసుబ్బయ్య - పల్లిపాడు ఆశ్రమం
    4) పైవన్నీ సరైనవే
53. బక్సార్ యుద్ధం ఏ తేదీన జరిగింది?
    1) 1764 అక్టోబర్ 22
    2) 1791 నవంబర్ 16
    3) 1757 ఆగస్టు 12
    4) 1765 జూన్ 20
54. సహాయ నిరాకరణ ఉద్యమ సమయంలో ఇంగ్లండ్ ప్రధానమంత్రి ఎవరు?
    1) రామ్సే మెక్‌డోనాల్డ్
    2) లాయిడ్ జార్జి
    3) గ్లాడ్‌స్టోన్ 4) స్టాన్లీ బాల్విన్
55. శ్రీపాద అమృతడాంగే ప్రచురించిన పత్రిక ఏది?
    1) లాంగల్ 2) ది సోషలిస్ట్
    3) ధూమకేతు 4) ఆత్మశక్తి

సమాధానాలు

1) 4;	2) 3;	3) 1;	4) 1;
5) 4;	6) 2;	7) 1;	8) 2;
9) 1;	10) 2;	11) 3;	12) 3;
14) 4;	15) 4;	16) 2;	17) 4;
18) 4;	19) 4;	20) 3;	21) 2;
22) 3;	23)4;	24) 1;	25) 1;
26) 2;	27) 4;	28) 3;	29) 2;
30) 2;	31) 4;	32) 3;	33) 1;
34) 1;	35) 4;	36) 3;	37) 4;
38) 2;	39) 3;	40) 1;	41) 2;
42) 4;	43) 1;	44) 4;	45) 4;
46) 2;	47) 3;	48) 4;	49) 4;
50) 2;	51) 4;	52) 4;	53) 1;
54) 2;	55) 2.		

అతిపెద్ద పుష్పాలను ఉత్పత్తి చేసే వేరు పరాన్నజీవి మొక్క?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

బయాలజీ

1. పురుషుల్లో ఊపిరితిత్తుల సంకోచ - సడలికలకు తోడ్పడే అవయం ఏది?
1) గ్రసని 2) వాయునాళం
3) పక్కటెముకలు 4) విభాజక పటలం

2. ప్రయోగశాలల్లో ఉపయోగించే లిట్మస్ పేపర్‌ను దేనితో తయారుచేస్తారు?
1) మష్‌రూమ్స్ 2) డయాటమ్స్
3) లైకెన్లు 4) వృక్ష ప్లవకాలు

3. కార్బోహైడ్రేట్ల జీర్ణక్రియ ఎక్కడ ప్రారంభమవుతుంది?
1) నోరు 2) ఆహార వాహిక
3) జీర్ణాశయం 4) చిన్న పేగు

4. మైటోకాండ్రియాలను కణశక్తి భాండాగారాలు అని పిలుస్తారు? ఇవి కింద పేర్కొన్న వాటిలో దేనిలో లోపించి ఉంటాయి?
1) కేంద్రక పూర్వజీవులు
2) పక్వ ఆర్‌బీసీలు
3) నిజకేంద్రక జీవులు 4) 1, 2

5. హృదయ స్పందన, వాంతులు, తుమ్ములు, దగ్గు, మింగడం లాంటి చర్యలు మెదడులోని ఏ విభాగం ఆధీనంలో ఉంటాయి?
1) మజ్జాముఖం (మెడుల్లా అబ్లాంగేటా)
2) వెన్నుపాము
3) అనుమస్తిష్కం 4) మస్తిష్కం

6. భూమిని శుభ్రపరిచే జీవులు (స్కావెంజర్స్ ఆఫ్ ఎర్త్) అని వేటిని పిలుస్తారు?
1) శైవలాలు 2) బ్యాక్టీరియా
3) డయాటమ్స్ 4) వృక్ష ప్లవకాలు

7. సుగంధ ద్రవ్యాలుగా ఉపయోగించే లవంగాలు మొక్కలోని ఏ భాగానికి చెందినవి?
1) ఆకులు 2) కాండం 3) మొగ్గలు
4) ఎండిన విప్పారని పూమొగ్గలు

8. ఎరాయిడ్లలో పరాగ సంపర్కానికి సహాయపడేవి ఏవి?
1) నత్తలు 2) తేనెటీగలు
3) పాములు 4) మౌత్‌లు

9. పక్షులు, గబ్బిలం రెండూ ఎగిరే జీవులే. కానీ, ఆ రెండింటికి మధ్య భేదం?
1) విభాజక పటలం
2) గుండెలో నాలుగు గదులు
3) రెక్కలు 4) మెదడు

10. లైసోజోమ్‌లు ఎక్కువగా ఉండే కణాలు?
1) ఎర్రరక్త కణాలు 2) విసర్జక కణాలు
3) గ్రంథి కణాలు 4) జీర్ణక్రియ కణాలు

11. వృక్ష కణంలో మాత్రమే ఉండే కణాంగాలు ఏవి?
1) గాల్జీ సంక్లిష్టాలు
2) మైటోకాండ్రియా
3) ప్లాస్టిడ్లు 4) ఫాస్మిడ్లు

12. ఆకర్షణ పత్రాలు, ఫలాలు.. పసుపు, నారింజ రంగులో ఉండటానికి కారణం?
1) ల్యూకోప్లాస్టులు 2) అమైలోప్లాస్టులు
3) క్రోమోప్లాస్టులు 4) క్లోరోప్లాస్టులు

13. కిందివాటిలో క్రోమోజోమ్‌లకు సంబంధించిన క్రియ ఏది?
1) శరీర పెరుగుదల 2) శ్వాసక్రియ
3) శోషణం 4) అనువంశికం

14. DNAలో ఉండే RNAలో లేనిది ఏది?
1) అడినిన్ 2) గ్వానైన్
3) థైమిన్ 4) సైటోసీన్

15. m-RNA సంశ్లేషణ చెందే విధానాన్ని ఏమంటారు?
1) ప్రతికృతి 2) అనువాదం
3) ట్రాన్స్‌లొకేషన్ 4) అనులేఖనం

16. వేరు కొనలో ఒక కణం నుంచి 128 కణాలు ఏర్పడటానికి ఎన్ని సమ విభజనలు జరగాలి?
1) 128 2) 127
3) 64 4) 32

17. కణ విభజనలోని ఏ దశలో DNA రెట్టింపు అవుతుంది?
1) G-1 దశ 2) S-దశ
3) G-2 దశ 4) మధ్యస్థ దశ

18. క్షయకరణ విభజనలో పారగతి జరిగే దశ?
1) డిప్లోటీన్ 2) జైగోటీన్
3) పాకిటీన్ 4) డయాకైనెసిస్

19. కణజాల వర్ధనం అనే భావన గురించి పేర్కొన్నవారు?
1) హేబ్‌మిస్టర్ 2) హేబర్‌లాంట్
3) హన్‌స్టయిన్ 4) హన్నిగ్

20. కణజాల వర్ధనంలో అర్ధఘన యానకాన్ని తయారుచేయడానికి కావాల్సిన పదార్థం?
1) అగార్-అగార్ 2) జిగురు
3) రెసిన్ 4) పిండి పదార్థం

21. కేంద్రక రహిత సజీవ కణం ఏది?
1) దారునాళం
2) చాలనీ నాళ మూలకాలు
3) దృఢ కణాలు 4) దవ్వ రేఖ

22. జతపరచండి
కణజాలం
i) స్థూలకోణ కణజాలం
ii) దృఢ కణజాలం
iii) దారువు
iv) పోషక కణజాలం
విధులు
a) నిర్జీవ యాంత్రిక కణజాలం
b) సజీవ యాంత్రిక కణజాలం
c) నీటి రవాణా
d) ఆహార పదార్థాల రవాణా
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-a, iii-c, iv-d
3) i-d, ii-c, iii-b, iv-a
4) i-c, ii-d, iii-b, iv-a

23. మొక్కల్లో పార్శ్వ వేర్లు దేని నుంచి ఉద్భవిస్తాయి?
1) బాహ్యచర్మం 2) అంతశ్చర్మం
3) పరిచక్రం 4) దవ్వ

24. కాస్పేరియన్ మందాలు ఉండటం దేని ముఖ్య లక్షణం?
1) పరిచక్రం 2) బాహ్యచర్మం
3) అంతశ్చర్మం 4) దవ్వ

25. పారిశ్రామికంగా ఏ మొక్క నుంచి బెండును ఉత్పత్తి చేస్తున్నారు?
1) యూకలిప్టస్ 2) ఓక్ వృక్షం
3) రావి 4) వెదురు

26. బెండు కణాల్లో ఉన్న కణ కవచం దేనితో నిర్మితమవుతుంది?
1) సెల్యులోజ్ 2) కైటిన్
3) సుబరిన్ 4) క్యూటిన్

27. ఆపిల్‌లో తినగలిగే భాగ స్వరూపం?
1) మధ్య ఫలకవచం 2) బీజదళాలు
3) పుష్పాసనం 4) అంత: ఫలకవచం

28. జీడి మామిడి పలంలో తినగలిగే భాగం స్వరూపం?
1) బీజ కవచం 2) పుష్పాసనం
3) మధ్య ఫలకవచం 4) పుష్పవృంతం

29. కొన్ని ఫలాలు వాటి తినగలిగే భాగాలకు సంబంధించి సరైన జత?
ఎ) మృదుఫలం - వంగ - పూర్తి ఫలం
బి) హెస్పరీడియం - నిమ్మ - అంతఃఫల కవచంపైన ఉండే రసయుత కేశాలు
సి) టెంక ఉన్న ఫలం - కొబ్బరి - కణ ద్రవయుత అంకురచ్ఛదం
డి) లోమేంటం - చింత - పూర్తి పటం
1) ఎ, డి 2) ఎ, సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

30. అతిపెద్ద పుష్పాలను ఉత్పత్తి చేసే వేరు పరాన్నజీవి మొక్క?
1) స్ట్రైగా 2) రఫ్లీషియా
3) ఒరబాంకి 4) సాంటాలమ్

31. సాంటాలమ్ ఆల్బ్.. చిన్న మొక్క దశలో ఏ విధంగా ఉంటుంది?
1) సంపూర్ణ కాండ పరాన్న జీవి
2) సంపూర్ణ వేరు పరాన్నజీవి
3) పాక్షిక వేరు పరాన్న జీవి
4) పాక్షిక కాండ పరాన్న జీవి

32. హ్యూగోడీవ్రీస్.. మొదటిసారిగా ఉత్పరివర్తనాలను దేనిలో గమనించారు?
1) మొక్కజొన్న 2) ఈనోథీరా
3) డ్రోసోఫిలా 4) బార్లీ

33. జతపరచండి
ఫైటో హార్మోన్లు
i) జిబ్బరెల్లిన్లు ii) ఆక్సిన్లు
iii) ఇథిలీన్ iv) సైటోకైనిన్లు
ప్రభావం
a) రిచ్‌మాండ్ లాంగ్ ప్రభావం
b) త్రిపుల్ అనుక్రియ పెరుగుదల
c) బార్లీ విత్తనాలు మొలకెత్తడం
d) అగ్రాధిక్యత
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-b, ii-d, iii-c, iv-a
3) i-c, ii-b, iii-d, iv-a
4) i-c, ii-d, iii-b, iv-a

34. బ్యాక్టీరియాలో జన్యు పున:సంయోజనం (ప్రత్యుత్పత్తి) ఎన్ని విధాలుగా జరుగుతుంది?
ఎ) సంయుగ్మం బి) జన్యు పరివర్తనం
సి) జన్యు వాహనం
1) ఎ, బి, సి 2) ఎ
3) బి, సి 4) ఎ, సి

35. నిశ్చితం (A): పూతికాహారి బ్యాక్టీరియాలను ప్రకృతిలోని పారిశుధ్య పనివారు అని పిలుస్తారు.
కారణం(R): ఇవి పరిసరాలను పరిశుభ్రం చేస్తాయి.
1) (A), (R) లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ
2) (A), (R)లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ కాదు
3) (A) సరైంది కానీ, (R) సరైంది కాదు
4) (A) సరైంది కాదు కానీ, (R) సరైంది.

36. జతపరచండి.
వైరస్ రకం
i) బ్యాక్టీరియోఫాజ్ ii) మైకోఫాజ్
iii) జైమోఫాజ్ iv) సయనోఫాజ్
దాడి చేసే అతిథేయి
a) శిలీంద్రాలు
b) సయనో బ్యాక్టీరియాలు
c) బ్యాక్టీరియాలు d) జంతువులు
e) ఈస్ట్
1) i-b, ii-e, iii-a, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-b, iii-d, iv-a
4) i-c, ii-a, iii-c, iv-b

37. నిశ్చితం (A): వైరస్‌లను న్యూక్లియో ప్రొటీన్ రేణువులు అంటారు.
కారణం (R): ఇవి ప్రొటీన్లు, కేంద్రకామ్లాలతో తయారవుతాయి.
1) (A), (R) లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ
2) (A), (R) లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ కాదు
3) (A) సరైంది కానీ, (R) సరైంది కాదు
4) (A) సరైంది కాదు కానీ, (R) సరైంది.

38. జతపరచండి.
జాబితా-1
i) హైడ్రోపోనిక్స్
ii) బాష్పోత్సేక నిరోధం
iii) స్పోటో ఎక్టివ్
iv) గర్డలింగ్ ప్రయోగం
జాబితా-2
a) ద్రవోద్గమంలో దారువు పాల్గొంటుందని నిరూపించడం
b) పత్ర రంధ్రాలు మూసుకోవడాన్ని ప్రేరేపించడం
c) మృత్తికా రహిత మొక్కల వర్ధనం
d) పత్ర రంధ్రాలు తెరుచుకోవడాన్ని ప్రేరేపించడం
e) పత్రరంధ్రాలు తెరుచుకోవడాన్ని ప్రేరేపించడం
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-d, ii-b, iii-a, iv-c
3) i-c, ii-d, iii-b, iv-a
4) i-c, ii-a, iii-b, iv-d

39. ఇటీవల ప్రపంచ ఆరోగ్య సంస్థ యాంటీ బయోటిక్స్ ఔషధాలను (వినియోగ అవసరాలను బట్టి) ఎన్ని రకాలుగా వర్గీకరించింది?
1) యాక్సెస్ గ్రూప్ (అమాక్సి సిలిన్)
2) వాచ్ గ్రూప్ (సిప్రోఫ్లోక్సాసిన్)
3) రిజర్వ్ గ్రూప్ (కొలిస్టిన్, సెవలోస్పోరిన్)
4) పైవన్నీ

40. జతపర్చండి
పరాన్న జీవులు
i) ఎంటమీబా హిస్టోలెటికా
ii) ట్రిపనోమా గాంచియన్సీ
iii) ప్లాస్మోడియం వైవాక్స్
iv) వుచరేరియా బ్రాన్‌కాఫ్టి
వ్యాధులు
a) అతి నిద్ర
b) అమీబిక్ డిసెంట్రీ
c) మలేరియా
d) ఆంత్రాక్స్
e) బోదకాలు
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-a, iii-d, iv-e
3) i-b, ii-a, iii-c, iv-e
4) i-c, ii-b, iii-d, iv-e

41. జతపరచండి
జాబితా-1
i) హెర్పటాలజీ ii) ఇక్థియాలజీ
iii) ఫినాలజీ iv) ఇథాలజీ
జాబితా-2
a) మెదడు అధ్యయనం
b) చేపల అధ్యయనం
c) సరీసృపాల అధ్యయనం
d) ఆవరణ శాస్త్రం
e) జంతువుల ప్రవర్తన అధ్యయనం
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-c, ii-b, iii-a, iv-e
3) i-c, ii-b, iii-a, iv-d
4) i-c, ii-a, iii-b, iv-e

42. కిందివాటిలో ముఖ బాహ్య జీర్ణక్రియ ఉన్న జీవి ఏది?
1) బొద్దింక 2) సముద్ర నక్షత్రం
3) జలగ 4) పైలా

43. కిందివాటిలో సరికాని జత ఏది?
ఎ) ఎడ్రినలిన్ - బీపీకి కారణమైన హార్మోన్
బి) ఆక్సిటోసిన్ - పాల ఉత్పత్తికి తోడ్పడే హార్మోన్
సి) థైరాక్సిన్ - చిరుకప్ప రూప విక్రియకు తోడ్పడుతుంది
1) ఎ, బి, సి 2) బి
3) ఎ, సి 4) ఎ, బి

44. ప్రాణాంతకమైన (మాలిగ్నెంట్) మలేరియాకు కారణం?
1) ప్లాస్మోడియా మలేరియే
2) ప్లా-పాల్సీపెరం
3) ప్లా-ఓవేలి 4) ప్లా-వైవాక్స్

45. కిందివాటిలో టైఫాయిడ్ లక్షణం కానిది ఏది?
1) లో పల్స్‌రేట్, హై ఫీవర్
2) పొత్తి కడుపులో నొప్పి, హైపల్స్‌రేట్
3) లో పల్స్‌రేట్‌తోపాటు తరచుగా మల విసర్జన
4) 1, 2

46. బోదకాలు వ్యాధి దేనివల్ల వస్తుంది?
1) ప్రోటోజువా పరాన్నజీవి
2) బ్యాక్టీరియా 3) వైరస్
4) హెల్మింథిస్ పరాన్నజీవి

47. కిందివాటిలో బ్యాక్టీరియా వల్ల కలిగే వ్యాధి ఏది?
ఎ) హన్‌సన్స్ డిసీజ్
బి) మీజిల్స్ సి) ఎల్లో ఫీవర్
డి) లాక్‌జా ఇ) ఊపింగ్‌కాఫ్
ఎఫ్) ఫ్లూ
1) ఎ, డి, ఇ 2) ఎ, బి, సి
3) ఎ, డి, ఎఫ్
4) ఎ, బి, సి, డి, ఇ, ఎఫ్

48. జతపరచండి.
ఆల్కలాయిడ్స్
i) ఎల్ఎస్‌డి
ii) కెఫిన్
iii) కొకైన్
iv) హసిస్
మొక్కలు
a) ఎరిత్రోక్సిలాన్
b) కాఫియా అరాబికా
c) కెన్నాబిస్
d) ఎర్గాట్
e) కమెల్లియా సయనెన్సిస్
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-d, ii-b, iii-a, iv-c
3) i-d, ii-a, iii-b, iv-c
4) i-b, ii-c, iii-d, iv-c

49. పొగాకు నుంచి లభించే నికోటిన్ దేన్ని విడుదల చేయడం ద్వారా కేంద్ర నాడీ వ్యవస్థను ఉత్తేజపరుస్తుంది?
1) డోపమైన్ 2) అడ్రినలిన్
3) హిస్టమిన్ 4) సెరటోనిన్

సమాధానాలు

1) 4; 2) 3; 3) 1; 4) 4; 5) 1; 6) 2; 7) 4; 8) 1; 9) 1; 10) 4; 11) 3; 12) 3; 13) 4; 14) 3; 15) 4; 16) 2; 17) 2; 18) 3; 19) 2; 20) 1; 21) 2; 22) 2; 23) 3; 24) 3; 25) 2; 26) 3; 27) 3; 28) 4; 29) 3; 30) 2; 31) 3; 32) 2; 33) 4; 34) 1; 35) 1; 36) 4; 37) 1; 38) 3; 39) 4; 40) 3; 41) 2; 42) 2; 43) 2; 44) 2; 45) 2; 46) 4; 47) 1; 48) 2; 49) 2.

మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షునిగా గడ్డం అరవింద్



గడ్డం అరవింద్‌కు నియామక పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

బిచ్కుంద, జనవరి 3, మనం న్యూస్‌: బిచ్కుంద మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షులుగా గడ్డం అరవింద్‌ను తెలంగాణ మున్నూరుకాపు అసోసియేషన్ జాయింట్ యాక్షన్ కమిటి వ్యవస్థాపక అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ అనుమతతో నియమించడం జరిగిందని జిల్లా అధ్యక్షులు మామిండ్ల అంజయ్య పటేల్ అన్నారు. ఈ సందర్భంగా గడ్డం అరవింద్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి, ఐక్యతకు పాటుపడతానని ఆయన కోరారు.

వర్గీకరణ బిల్లు చట్ట ఆమోదం కావాలి దప్పుల చంద్రయ్య





కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా, బైఠాయింపు

నిజామాబాద్ టౌన్, జనవరి 3 మనంన్యూస్: నిజామాబాద్ పట్టణంలో బుధవారం కలెక్టర్ కార్యాలయం ముందు ఎంఆర్‌పిఎస్ వర్గీకరణ చట్ట ఆమోదానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు జిల్లా కలెక్టర్ ద్వారా వినతి పత్రం పంపుతున్నామని కేంద్ర ప్రభుత్వం వద్దకు అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకు వెళ్ళాలని దప్పుల మాదిగ కలెక్టర్ వినతి పత్రం సమర్పించారు. డప్పు కళాకారులకు జమ రూపాయల పెన్షన్ మంజూరు చేయాలని, ధర్నా నిర్వహించారు. ఎంఆర్‌పిఎస్ వర్గీకరణకు సియం కేసిఆర్ తీర్మానం చేసినందుకు ధన్యావాదాలు తెలుపుతూ సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ దర్నాలో రాష్ట్ర సంఘ సభ్యులు ఎర్ర రాంచందర్, జిల్లా సంఘం సభ్యులు డప్పుల చంద్రయ్య, యువసేన నాయకులు ఓముల సురేష్, నగర నాయకులు గిన్నరాపు రవి, మహిళా నాయకురాలు పోసాని, నగర నాయకురాలు సరిత, సంఘ నాయకులు యాదయ్య, పోచారం, శంకర్, బందెల గంగాధర్, జిల్లా నాయకులు, యువసేన నాయకులు నల్లూరి శ్రీనివాస్, సుధాకర్ పాల్గొన్నారు.

భవిత సెంటర్‌లో అంగవైకల్య పరీక్షలు

ఎల్లారెడ్డి, జనవరి 3, మనం న్యూస్‌: ఎల్లారెడ్డి మండల పరిషత్ కార్యాలయం పరిధిలో గల బవిత సెంటర్లో బుధవారం అంగవైకల్యం కలిగిన వారికి వైద్య పరీక్షలు డాక్టర్ వెంకట స్వామి నిర్వహించారు. ప్రతి పక్షానికొకసారి నిర్వహిస్తున్నామన్నారు ఈ అంగవైకల్యం వైద్య పరీక్షల వల్ల చాలా మందికి నయం అవుతున్నాదని ఈ పరీక్షల వల్ల ప్రజలకు ఎంతో కొంత మేలు జరుగుతున్నాదని వైద్య పరీక్షలకు వచ్చిన ప్రజలు తెలిపారు. బుధవారం పన్నెండు మంది అంగవైకల్యం చెందిన విద్యార్థులకు పరీక్షించామని డాక్టర్ వెంకట్ స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో యంఈవో వెంకటేశం సిబ్బంది శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



జయంతి వేడుకల్లో పాల్గొన్న దృశ్యం

సదాశివనగర్, జనవరి 3, మనం న్యూస్‌: మండలంలో లింగంపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే 187వ జయంతిని ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి భారతదేశ మహిళ అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిలు అన్నారు. మహిళలు తీవ్ర వివక్షకు గురవుతున్న రోజుల్లోనే మహిళల కోసం పాటుపడిన గొప్ప వ్యక్తి అని ఆమెను ఆదర్శంగా తీసుకొని విద్యార్థినులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామంలోని విద్యావాలెంటర్లు, అంగన్‌వాడి టీచర్లుగా పని చేస్తున్న కవిత, శాంత హరిబాయ్, రూప, హేమలతను వారు పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చందర్‌రావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో గ్రామ సభలు

సదాశివనగర్, జనవరి 3, మనం న్యూస్‌: మండలంలోని తుక్కోజివాడి, భూంపల్లి, మర్కల్ పలు గ్రామాల్లో బుధవారం అధికారులు గ్రామ సభ కార్యక్రమాలు నిర్వహించారు. తుక్కోజివాడి గ్రామంలోని వీధి దీపాలు అమర్చాలని, రాత్రి సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు అధికారులకు తెలియజేశారు. గ్రామంలోని మిషన్ భగీరథ పైపులైన్ల లీకేజితో ప్రతి ఇంటికి త్రాగునీటి విషయంలో ఇబ్బందులు కల్గుతున్నాయన్నారు. అధికారులు ఆయా గ్రామంలోని మంచినీటి సరఫరా, మురికి కాలువలపై గ్రామస్తులతో చర్చలు జరిపారు. 3 గ్రామాల్లోని గ్రామస్తులు వారి గ్రామంలో గల దీర్ఘకాలిక ఇబ్బందులను అధికారులకు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో తుక్కోజివాడి, భూంపల్లి, మర్కల్, గ్రామాల సర్పంచ్‌లు సునంద నవీన్, లక్ష్మీభాస్కర్, ఉదయ్, సెక్రటరిలు చంద్రకళ, పద్మ, ఆయా గ్రామాల గ్రామస్తులు పాల్గొన్నారు.



తుక్కోజివాడిలో గ్రామ సభ నిర్వహిస్తున్న దృశ్యం

బీజేపి ప్రభుత్వం వాగ్దానాలు తప్పింది

- వినతి పత్రం కలెక్టర్‌కు సమర్పణ
- సుమీర్ అహ్మద్

నిజామాబాద్ టౌన్, జనవరి 3 మనంన్యూస్: నిజామాబాద్ పట్టణంలో బుధవారం మైనారిటీ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను జిల్లా కలెక్టర్ రవీందర్ రెడ్డి ద్వారా వినతి పత్రాన్ని పంపించామని అధ్యక్షుడు సుమీర్ అహ్మద్ తెలుపుతూ బిజెపి ప్రభుత్వం వాగ్దానాలు నిలుపుకోలేదని అన్నారు. 2కోట్ల ఉద్యోగాలు జనదన ఖాతాలో ఒక్కరికి 15లక్షల రూపాయలు ఇస్తానందని 3 సంవత్సరాల 6నెలలు అయిందని, పియం నరేంద్ర మోదీ నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మైనారిటీలకు 12శాతం రిజర్వేషన్ అమలు టిఆర్ఎస్ ఎన్నికల మెనిఫెస్టోలో పెట్టిందని వెంటనే తగు చర్యలు తీసుకోవాలని, మైనారిటీ యువ కులకు బ్యాంకు రుణాలు కార్పొరేషన్ ద్వారా ఎక్కువ కోటాను ఇవ్వాలని, ఆన్‌లైన్ అప్లికేషన్లు తీసుకున్నారని, యువతులకు కుట్టు మిషన్లు ఇవ్వాలని, బిపియల్ లోన్లు ఇవ్వకుండా ధనవంతులకులోన్లు ఇచ్చిన దానిపై విచారణ చేయించాలని, మైనారిటీలకు ఉర్దూ టీచర్ పోస్టులు ఇవ్వాలని, డియస్సీ భర్తీ చేయాలని ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తాహెర్‌బిన్‌హందాన్, మహమ్మద్ ఈసా, అబిద్ సేట్ బోధన్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ కార్యాలయం ముంధు ధర్నా

డప్పుకొట్టె చెప్పుకుట్టె



కామారెడ్డి రూరల్, జనవరి 03, మనం న్యూస్ః కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎమ్మార్పిస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఎమ్మార్పిస్ రాష్ట్ర అధ్యక్షులు వెముల బాల్‌రాం మాట్లాడుతూ చెప్పుకుట్టె డప్పు కోట్టె ప్రతి మాదిగాకు రూ.2 వేల పెన్షన్ ఇవ్వాలని ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో పెట్టాలని డిమాండ్ చేశారు. కుర్మ గొల్ల వాళ్లకు ఇచ్చినట్టు మాకు ఏమి అడగడం లేదని ఎన్నొ యేళ్ల నుండి డప్పులు కొట్టుకుంటు బ్రతికే వారికి రూ.2 వేలు ఫించన్ ఇవ్వాలని అన్నారు. కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిస్ జిల్లా అధ్యక్షులు బాలమణి, ఎమ్మార్పిస్ నాయకులు పాల్గొన్నారు.

టిఆర్ఎస్ పార్టీలో చేరిన కుప్రియాల్ గ్రామస్తులు



పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

కామారెడ్డి ప్రతినిధి, జనవరి 03, మనం న్యూస్ః ఎల్లారెడ్డి మండలంలోని ఎమ్మెల్యే ఏనుగు రవీంధర్ రెడ్డి ఇంటి వద్ద సదాశివనగర్ మండలం కుప్రియాల్ గ్రామానికి చెందిన ఎస్సీ కులస్తులు టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుప్రియాల్ భూమారెడ్డి సమక్షంలో జరిగింది.

సిద్దరామేశ్వర ఆలయ హుండి లెక్కింపు



హుండిలు లెక్కింపు చేస్తున్న దృశ్యం

కామారెడ్డి కల్చరల్, జనవరి 03, మనం న్యూస్ః కామారెడ్డి జిల్లా భిక్కనూర్ మండల కేంద్రంలో వెలసిన దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న శ్రీ సిద్దరామేశ్వర స్వామి స్వయంభూలింగ మహాక్షేత్రంలో బుధవారం రోజున హుండిలు లెక్కింపు జరిపారు. సదరు హుండిలుపై వై.గంగాధర్ ఈ ఓ పర్యవేక్షణలో లెక్కింపు జరిగినట్లు ఆలయ ఈఓ బి.ప్రభు తెలిపారు. నాలుగు నెలల హుండిలు లెక్కింపు చేయగా రూ.4,64,495ల ఆదాయం సమకూరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ ట్రస్టు చైర్మన్ ప్రభు లింగప్ప, అర్చకులు, సిబ్బంది, గ్రామ ప్రముఖులు, శివస్వాములు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

పత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సిపి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సిపి కార్తికేయ

నిజామాబాద్ టౌన్, జనవరి 3 మనంన్యూస్: నిజామాబాద్ పట్టణంలో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో బుధవారం ఒక పత్రిక క్యాలెండర్‌ను తన ఛాంబర్‌లో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లా డియస్పీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పూరి జగన్నాధ్‌రాక కోసం నిరీక్షిస్తున్న వీరాభిమాని

చిగురుమామిడి, జనవరి, 3 (మనం న్యూస్) : మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన పల్లపు ప్రబాకర్ అనే యువకుడు ప్రముఖ సినీ దర్శకుడు పూరీ జగన్నాద్ వీరాభిమాని... డిగ్రీ పూర్తి చేసిన ప్రభాకర్‌ది మధ్య తరగతి కుటుం బం. ఇద్దరు అన్న లు, ఒక్క అక్క ఉన్నారు. చిన్ననా టి నుండి పూరీ జగన్నాద్ సిని మాలంటే వేలం వెర్రిగా విడుదలై న మొదటి రోజు నే టిక్కెట్లు ఎలా గోలా సంపాదిం చి థియేటర్‌లో మొదటి ఆటను చూసి ఆనందించే వాడు. అయితే ఇ లా వీరాభిమానం ఉంటే మహా అయి తే ఐదు లేదంటే ప దిసార్లు సినిమాను చూసి ఆనందిస్తా రు... కానీ ప్రభాక ర్ మాత్రం పూరి జగన్నాథ్ సినిమా లలో కొన్నింటిని వందసార్లు చూశా నని ప్రభాకర్ మ నంతో చెబుతున్నా డు. పూరీపై వల్ల మాలిన అభిమానా న్ని పెంచుకున్న ప్ర భాకర్ కరీంనగర్ లోని ఓ కళాశాల లో ఓవైపు డిగ్రీ చ దువుతూనే మరో వైపు సెలవు రోజుల్లో గ్రామంలో కూలీ పనులకు వెళ్లేవాడు. అలా కొద్ది నెలలపా టు కష్టపడి 50 వేల రూపాయలు జమచేసుకున్నాడు. ఈ డబ్బులతో హుస్నాబా ద్ మండలం పందిల్ల గ్రామంలో విగ్రహాలు తయారుచేసే సత్యనారాయణ వద్దకు వెళ్లాడు.

అలా తాను కూలీకి వెళ్లగా వచ్చిన 50 వేల రూపాయలతో పూరీ జగన్నాథ్ విగ్రహాన్ని అం దంగా తయారు చేయించి మురిసిపోయాడు.ు. దేవుడి ఫోటోకు బదులుగా పూరి జ గన్నాథ్ పోటోను జేబులో ఉంచుకునే ప్రభాకర్ సినీ హీరోలకే విగ్రహాలు ఏర్పా టు చేయడం చూసి దర్శకు డైన పూరీ జగన్నాథ్‌కు ఎం దుకు విగ్రహం ఏర్పాటు చే యకూడదనే ఉద్దేశంతో తన పై ఉన్న పిచ్చి అభిమానం తో పూరి విగ్రహాన్ని తన స్వంత ఇంటి ఆవరణలో త యారు ఏర్పాటు చేయించు కున్నాడు.. ఎలాగోలా ఈ విషయాన్ని పూరీ జగన్నాథ్‌కు చేరవేశాడు. అలాగే పూరీ జగన్నాథ్ పేరును కరీంనగర్‌లోని స్టార్ టాటూ సెంటర్‌లో తన కుడి చేతిపై పచ్చబొట్టు పొడిపించు కున్నాడు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా వార్డుల సందర్శన



మురికి కాలువను పరిశీలిస్తున్న ఛైర్‌పర్సన్, కమిషనర్

వేములవాడ, జవనరి 3, మనం న్యూస్ః వేములవాడ నగరపంచాయితీ చైరపర్సన్ నామాల ఉమా, కమీషన్ జగద్శ్వీర్‌గౌడ్‌లు స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా బుధవారం 3 వార్డులను సందర్శించారు. ఈ సందర్బంగా పట్టణంలోని 3, 10, 12 వార్డులలో రోడ్ల వెంట చెత్తపోస్తున్న స్థలాలను పరిశీలించి అక్కడ చెత్తవేయకుండా మెప్మా మహిళలతో అవగాహన కల్పించారు. చెత్తను నగరపంచాయితీ ట్రాక్టర్‌లో వేయాలని ప్రజలకు సూచించారు. పరిపరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దుకాణాలు నిర్వహిస్తున్న వ్యాపారులను చెత్తను రోడ్లపై డ్రైనేజిలలో పడేయకుండా డబ్బాలలో వేయాలని తెలిపారు. వారి వెంట కౌన్సిలర్ జంగం రాజేందర్, ఏఈ నర్సింహస్వామి, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

క్రాఫ్‌హాలిడే కింద రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



విలేకరులతో మాట్లాడుతున్న గుజ్జుల రామకృష్ణారెడ్డి

-బీజేపీ సీనియర్ నాయకుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి

వేములవాడ, జనవరి 3, మనం న్యూస్ః రైతులకు నష్టపరిహారం అందజేయాలని బీజేపీ సీనియర్ నాయకుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా రూ. లక్షా 50 వేల ఎకరాలకు నీరందిస్తామని ఇచ్చిన హామీలో రాష్ట్రప్రభుత్వం మ్యాడారం చెరువును రిజర్వాయర్ మార్చేక్రమంలో చెరువు కట్టను తెంపడంతో ఆ ప్రాంతవాసులకు ఎకరాన 20 వేల చొప్పున క్రాఫ్ హాలిడే కింద నష్టపరిహారం చెల్లించాలని అందజేసిందని ఇదే క్రమంలో వేములవాడ, గంగాధర ప్రాంత రైతులకు కూడా ప్రభుత్వం క్రాఫ్ హాలిడే కింద నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ ఉన్నారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

జన్నారం, జనవరి 3, (మనం న్యూస్) ః మండల కేంద్రంలోని వికాస్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో గత వారం రోజులుగా పైడిపల్లి గ్రామంలో నిర్వహిస్తు ఎన్ఎస్ఎస్ శిభిరం బుధవారంతో ముగిసింది. గత వారం రోజులుగా గ్రామంలో స్వచ్ఛ్ భారత్, పరిశుభ్రత, పచ్చదనం తదితర కార్యక్రమాలు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు చేపట్టారు. చివరి రోజు అయిన బుధవారం గ్రామంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. అనంతరం గ్రామస్థులకు మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అంజిత్‌రావు, ఎన్ఎస్ కో-ఆర్డినేటర్ సతీష్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గోన్నారు.

రైతుల సౌకర్యర్థం వంతెన ఏర్పాటు చేయాలి

ముత్తారం,జనవరి 03, మనంన్యూస్ : రైతుల సౌకర్యార్థం కోసం వంతెన ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేసారు. గురువారం శ్రీపాధ ఎల్లంపల్లి ప్రాజెక్టు కెనాల్ రైతుల కోసం వంతెన ఏర్పాటు చేయాలని హరిపూరం గ్రామస్తులు సంబందిత అధికారులను కోరారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ... ముత్తారం మండలం మచ్చుపేట గ్రామ పంచాయితి పరిధిలోని శుక్రవారంపేట్కు 2 టీఎంసీల రిజర్వాయర్ నుండి అడవి శ్రీరాంపూర్ వరకు కెనాల్ వేశ్తుతోందని అయితే హరిపూరం చెరువు వద్ద రైతులు గ్రామస్తులు వేళ్లడానికి దారిలేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోంటున్నారని పలువురు గ్రామస్తులు అధికారులతో ఆవేదన వ్యక్తం చేసారు. ఎన్ని సార్లు దిని గురించి పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పలువురు రైతులు తమ వ్యవసాయ భూముల్లోకి వెళ్లాలంటే కెనాల్ దిగి వేళ్లాల్సి వస్తుందని, ఒక్క వేళ కెనాల్లో నీరు ఉంటే ఏలా వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాజయ్య, రాజేందర్, తిరుపతి, మధుకర్, తిరుపతి, రవి, రాజేందర్, సుధాకర్, శ్రీను, సతీష్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

మందక్రిష్ణను వెంటనే విడుదల చేయాలి



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

దండేపల్లి, జన వరి 3, (మనం న్యూస్) : ఎస్సీల వర్గీకరణ కోసం 48 గంటల శాంతియు త ఉపవాస దీక్ష చే స్తున్నా ఎంఆర్పిఎ స్ రాష్ట్ర అధ్యక్షులు మందక్రిష్ణ మాదిగ ను ఖండిస్తూ వెంట నే విడుదల చేయాలని దండేపల్లి మండల ఎంఆర్పిఎస్ నాయకులు తాహసీల్దార్ దత్తుప్రసాద్కు వినతి పత్రం అందజేశారు. ఈ సం దర్భంగా ఎస్సీల ఎ,బి,సి,డి వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశ పెట్ట చట్టబద్ధత కల్పించాలని, శాంతియుత దీక్ష చేస్తున్నా మందక్రిష్ణ మాదిగను అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని, వెంటనే విడుదల చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోని వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ పిఎస్ మండల నాయకులు సత్తయ్య, గంగన్న, రమేష్, వెంకటేష్, లింగయ్య, సత్తయ్య, బాపు తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే ఉన్నత స్థానాలు అధిరోహిస్తాం

-జగిత్యాల జిల్లా కలెక్టర్ శరత్

జగిత్యాల, జనవరి 03 (మనం న్యూస్): చదువుతోనే ఉన్నత స్థానాలు అధిరోహించగలుగుతామని జగిత్యాల జిల్లా కలెక్టర్ డా।। ఎ.శరత్ అన్నారు.బుధవారం కలెక్టర్ సారంగాపూర్ మండల కేంద్రంలోని కస్తూరి బాగాంధీ బాలికల వసతి గృహాన్ని సందర్శించారు.ఈసందర్భంగా విద్యార్థినిలకు ఆరోగ్య శుభ్రత కిట్లు పంపిణీచేశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 14 కెజిబివి పాఠశాలలో సుమారు 2200 మంది బాలికలు విద్యనభ్యసించుచున్నట్లు తెలిపారు.విద్యార్థినులకు గతంలో రూ. 100 చొప్పున కాస్మొటిక్స్ చార్జిలు కింద చెల్లించుట జరిగేదని, ఇప్పుడు రూ. 100 స్థానంలో ఆరోగ్య శుభ్రత కిట్లు పంపిణీ చేసున్నట్లు తెలిపారు. ఇట్టి ఆరోగ్య శుభ్రత కిట్లలో స్నానపు సబ్బులు, బట్టల సబ్బులు, షాంపు, కొబ్బరి నూనె, పౌడర్, టూత్పేస్టు, బ్రష్, టంగ్ క్లీనర్, దువ్వెన, బొట్టు బిళ్ళలు, రిబ్బన్లు, హెయిర్ బాండ్లు, బోమ నివారణ బిళ్ళలు, హ్యాండ్ వాష్ తదితరాలు వుంటాయన్నారు. బాలికలకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నట్లు, మంచిగా చదువు కొని వృద్ధిలోకి రావాలన్నారు.ఈకార్యక్రమంలో జేసీ బి.రాజేశం,ఎంపీపీ శారద, జడ్పీటీసీ భుక్య సరళ, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుంది

- టీఆర్ఎస్ నాయకులు పీటీ స్వామి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

గోదావరిఖని,జనవరి 03, మనంన్యూస్ : తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలకు, టీఆర్ఎస్ నాయకులకు న్యాయం జరుగుతుందని టీఆర్ఎస్ నాయకులు పీటీ స్వామి, చల్లగురుగుల మోగిళి అన్నారు. గురువారం గోదావరిఖని ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో పాల్గోన్న ప్రతి కర్యకర్తకు, ఉద్యమకారులకు తెలంగాణ రాష్ట్రంలో న్యాయం జరుగుతుందని వారిని ఆదిష్ఠానం గుర్తించలేదని ఆత్మస్థైర్యం కోల్పోవద్దని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో తగిన న్యాయం ఇవ్వలేదని ఆత్మహత్య యాత్నానికి ప్రయత్నాలు చేయవద్దని సూచించారు. ప్రతి ఒక్కరు కేసిఆర్ నాయకత్వంలో చూరుగ్గా పాల్గోని బంగారు తెలంగాణకు కృషి చేయాలని అన్నారు. తెలంగాణ ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారయణ కొంత మంది నాయకులకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తున్నారని ఉద్యమకారులు, కర్యకర్తలు నిరాశ చెందవద్దని ఉద్యమకారులకు తగిన గుర్తింపు వస్తుందని పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేఖరుల సమావేశంలో నాయకులు గుంపుల ఓదెలు, రత్నకర్, బిక్కినేని నర్సింగరావు, రాజిరెడ్డి, రంజిత్గౌడ్, శ్రీనివాస్, సలేందర్రెడ్డి, పాపయ్య, తదితరులు పాల్గోన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా ''చీట్'' ఫండ్స్

- **పుట్టగొడుగుల్లా పుటుకొస్తున్న చిట్ఫండ్స్**
- **షురిటీల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్న వైనం**
- **ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న యజమానులు**
- **అమ్యామ్యాలతో సరిపెట్టుకుంటున్న అధికారులు**

హుజూరాబాద్, మనంన్యూస్ : మోసపోయేవాళ్ళు ఉన్నంత కాలం మోసం చేసే వారు ఉంటారు. డబ్బు సంపాదన ధ్యేయంగా పని చేస్తున్న కొందరు ఎంతటి వారినైనా ఇట్టే మోసం చేస్తున్నారు. లక్కి డ్రాలు, వారం చిట్టిల కాలం చెల్లిపోయి చిట్ఫండ్స్ పేరిట చీట్ చేసే వారి కాలం వచ్చేసింది. వారం చిట్టిల కాలం ముగిసిన తర్వాత ఉవ్వేత్తున ఎగిసిన ఫైనాన్స్, గిరి గిరి దందాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపడంతో కొత్త పంథాలో ప్రజలను మోసం చేసేందుకు ''చీట్'' ఫండ్స్ను నెలకొల్పి తమదైన శైలిలో మోసాలకు తెరలేపుతున్నారు. హుజూరాబాద్ ప్రాంతంలో చిట్ఫండ్స్ పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. కేవలం హుజూరాబాద్ పట్టణంలోనే సుమారు 10కి పైగా చిట్ఫండ్స్ ఉన్నాయంటే వారి వ్యాపారం ఏ స్థాయిలో నడుస్తుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఒక్కో చిట్ ఫండ్ సంవత్సర కాలంలో రూ. కోట్లలో డబ్బు సంపాదిస్తున్నారు. పూర్తిగా నిబంధనలు విరుద్ధంగా నడుస్తున్న ఈ చిట్ఫండ్స్ యాజమానుల వద్ద అమ్యా మ్యాలు తీసుకొని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి.

మంచిర్యాలలో గుట్టుగా వ్యభిచారం

దిన చర్యగా పట్టుబడుతున్న విటులు


సెల్ఫోన్లో కీలకం వ్యభిచార సమాచారం

లాడ్జీలు, బస్టాండ్, రైల్వే స్టేషన్లు అడ్డాలు

చోద్యం చూస్తున్న పోలీసులు

మంచిర్యాల ప్రతినిధి, జనవరి 3, (మనం న్యూస్) : మంచిర్యాల జిల్లాలో వ్యవభిచారం గుట్టుగా సాగుతుంది. గడిచిన పది రోజుల వ్యవధిలోనే పది మందికి పైగా వ్యభిచారం చేస్తూ పట్టుబడ్డారంటే అర్థం అవుతుంది. ప్రధానంగా రైల్వేస్టేషన్లు, లాడ్జీలు, బస్టాండ్లు అడ్డాగా చేసుకొని కొందరు మహిళలు వ్యభిచారులను రప్పిస్తూ సెల్ఫోన్లలో మాట్లాడుతూ వ్యభిచారాన్ని చేపడుతున్నారు. ప్రధానంగా మందమర్రి, రామకృష్ణాపూర్, శ్రీరాంపూర్, సీసీసీ తోపాటు జిల్లా కేంద్రానికి కొందరు మహిళలు ముఠాగా ఏర్పడి ఉదయం భాగ్యనగర్తో పాటు, హైదరాబాద్ నుండి వచ్చే మహిళలను రప్పించి ఈ తతంగానికి పాల్పడుతున్నారు. కొందరు విటులతోపాటు, సంపాదకులతో సంభాషించి 3 వేల నుండి 5 వేల రూపాయాలు తీసుకోని వ్యభిచారాన్ని చేపడుతున్నారు. ప్రధానంగా నివాస గృహాలను అడ్డగా చేసుకోని వ్యవహారాని పాల్పడుతున్నారు. గతంలో సీసీసీ ప్రాంతంలో నివాసా గృహాల్లో ఇద్దరు మహిళలతో పాటు ఇద్దరు విటులు దొరకగా, జిల్లా కేంద్రంలోని హమాలీ వాడలో ముగ్గురు మహిళలతో పాటు ఒక విటున్ని అరెస్టు చేసిన రెండురోజుల వ్యవధిలోని మజీద్ వాడలో వ్యభిచారం చేసున్నా ఇద్దరు మహిళలతో పాటు, ఇద్దరు విటులను పోలీసులు అరెస్టు చేసిన సంఘటనలబట్టి చూస్తే అర్థం అవుతుంది. రోజు రోజుకు వ్యభిచారాలకు కేంద్ర బిం దువుగా జిల్లా కేంద్రం మారిందని సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లాకు చెందిన డిస్టిక్ పోలీసు కమీషనర్తోపాటు, ఎసిపి లాంటి అధికారులు ఉన్నప్పటికి పోలీసులు తనీఖీలు చేయడం విఫలమవుతున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏదీ ఏమైనప్పటికి గుట్టుగా సాగుతున్న వ్యభిచారానికి అడ్డు కట్ట వేయాల్సిన భాధ్యత ఏంతైనా ఉంది.

రోడ్డున పడుతున్న కార్మిక కుటుంబాలు



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

గోదావరిఖని,జనవరి 03, మనంన్యూస్ : కార్మికులకు సింగరేణిలో మెడికల్ బోర్డు ఏర్పాటు చేయకపోవడంతో కార్మికులు వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని హెచ్ఎంఎస్ నాయకులు రియాజ్ అహ్మద్, యాదగిరి సత్తయ్యలు అన్నారు. ఈ సందర్భంగా బుదవారం గోదావరిఖని ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. సింగరేణిలో మెడికల్ బోర్డు ఏర్పాటు చేయకపోవడంతో 756మంది కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని సింగరేని సిఎండి కార్యలయం అవినీతి అక్రమాలకు అడ్డగా మారిందని విమర్శించారు. అంతే కాకుండా కొంత మంది అధికారులు కార్మికులను వేధింపులకు గురి చేస్తున్నారని ఆకరణంగా బదిలీలు చేస్తున్నారని అన్నారు. ఇటువంటి చర్యలను యాజమన్యం మానుకోకపోతే అన్ని ఏరియాలలోని జీయం కార్యలయల ముందు హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో దర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు తాటి రాజయ్య, సుదర్శన్, సాంబయ్య, రాజయ్య, సమ్మయ్య తదితరులు పాల్గోన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు

కాల్వశ్రీరాంపూర్,మనం న్యూస్ః మొదటి భారతీయ మహిళ అక్షరాస్యురాలు సావిత్రిబాయి పూలే 187వ జన్మదిన వేడుకలను బుధవారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆసందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద అమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈకార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రామగల్ల సురేష్ మాట్లాడుతూ సావిత్రిబాయి స్త్రీలకు నిర్బంధ విద్య సమయంలో ఎన్నో అటుపోట్లను ఎదుర్కోని,మనువాదులు,బ్రహ్మణులు అమేపై పేండ నీరు చల్లి అవహేళన చేసి అనుమానాలకు గురిచేసిన భర్త జ్యోతిరావుపూలే అండతో విద్యను అభ్యసించిందన్నారు.మొదటి భారతీయ మహిళ ఉపాధ్యాయురాలిగా,రచయిత్రికి సేవలందించి భారతీయ స్త్రీలకొనికే ఆదర్శంగా నిలిచిందన్నారు.ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐమండలఅధ్యక్షుడు సిరికొండ,నాయకులు సురేష్,రాజు,కుమార్,శిరిష్ ,జ్యోతి,అనూష తదితరులు పాల్గొన్నారు.


చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృష్యం

మంద కృష్ణ మాదిగను విడుదల చేయాలని తహసీల్దార్‌కు వినతి


తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

జగిత్యాల, జనవరి 03 (మనం న్యూస్)ః మాదిగ ఉపకులాల(ఎస్సీ) వర్గీకరణ కోరుతూ శాంతియుతంగా తమ నిరసన తెలుపుతున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను అరెస్టుచేయడం సరికాదని భేషరతుగా ఆయనను వెంటనే విడుదల చేయాలని కోరుతూ బుధవారం జగిత్యాల తహసీల్దార్‌కు జగిత్యాల ఎమ్మార్పీయస్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం వెంటనే అఖిలపక్షాలను ఢిల్లీకి తీసుకువెళ్ళాలని, లేని పక్షంలో కలెక్టరేట్‌ల ముట్టడి కార్యక్రమం చేప డతామన్నారు.ఈకార్యక్రమంలో ఎమ్మార్పీయస్ జగిత్యాల జిల్లా ఇంచార్జి మ్యాక లక్ష్మణ్, నియోజకవర్గ ఇంచార్జి పడిగెల చంద్రయ్య మాదిగ, జగిత్యాల మండల అధ్యక్షులు దూమాల గంగారాం, జగిత్యా పట్టణ ఇంచార్జి దూమాల రాజ్‌కుమార్ మాదిగ, బాలె శంకర్, నక్క సతీష్, రాయికల్ మండల అధ్యక్షులు మోర్తాడ్ సాయి, బాపురపు గంగారాం, రమేష్, సీనియర్ నాయకులు ధర రమేస్, మెడపట్ల రమేష్, విజయ్, ఎడ్ల సాగర్, బాలె లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

యువతి మిస్సింగ్- కేసు నమోదు

చిగురుమామిడి, జనవరి, 2 (మనం న్యూస్) : మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన తాళ్లపల్లి మానస (19) అనే యువతి అదృశ్యమైనట్లు తండ్రి తాళ్లపల్లి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు మంగళవారం చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైనట్లు ఎస్ఐ తనుగుల సత్యనారాయణ తెలిపారు. సుందరిగిరి గ్రామానికి చెందిన తాళ్లపల్లి శ్రీనివాస్ వృత్తిరీత్యా చిగురుమామిడి మండల కేంద్రంలో నివసిస్తున్నాడు. గత ఏడాది డిసెంబర్ 15న సుందరగిరికి చెందిన గైని శ్రీకాంత్ అనే యువకుడు ఉద్యోగం ఇప్పిస్తానని హైదరాబాద్‌కు రమ్మని చెప్పగా వెళ్లి తిరిగి వచ్చినట్లు గైని శ్రీనివాస్ ఫిర్యాదులో పేర్కొన్నారు. అదేవిధంగా డిసెంబర్ 23న తిరిగి మానస తల్లి వద్ద వెయ్యి రూపాయలు తీసుకుని హైదరాబాద్‌కు వెళ్తున్నట్లు చెప్పిందన్నారు. అక్కడకు వెళ్లిన తరువాత రెండు రోజులు ఫోన్‌లో మాట్లాడిన మానస ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తుందని అక్కడా ఇక్కడా వెతికినా జాడ తెలియకపోవడంతో ఫిర్యాదు చేస్తున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. గైని శ్రీకాంత్‌పై అనుమానం ఉందని పేర్కొంటూ, మానస వేసుకున్న దుస్తుల్లో గోధుమ రంగు టాప్, లెగ్గిన్ వేసుకుందని, ముఖంపై పుట్టుమచ్చతోఎరుపు రంగు కలిగిన తమ కూతురు ఆచూకి తెలిసిన వారు 7993047515 సెల్ నెంబర్‌కు తెలపాలని శ్రీనివాస్ కోరారు. ఈ ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.


తాళ్లపల్లి మానస (ఫైల్ ఫోటో)

పద్మశాలి యూత్ తరపున ఎస్సైకి శుభాకాంక్షలు



గన్నేరువరం జనవరి03 మనం న్యూస్: గన్నేరువరం మండల కేంద్రంలోని పద్మశాలి మార్కండేయ యువజన సంఘం సభ్యులందరు కలసి మండలానికి నూతనంగా ఎస్ఐగా విచ్చేసిన బి.వంశీకృష్ణ గారిని మర్యాదపూర్వకంగా కలిసి నూత న సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పద్మశాలీలకు ప్రతీకగా నిలిచిన చేనేత వస్త్రా లను ఎస్ఐ గారికి మరియు పోలీసు సిబ్బంది అందరికి అందజేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మార్కండేయ యువజన సంఘం అధ్యక్షుడు తెల్ల సంతోష్,ప్రధాన కార్యదర్శి బూర తిరుపతి,మాజీ అధ్యక్షులు బూర శ్రీనివా స్,బూరవెంకటేశ్వర్,బూర రామకృష్ణ,సభ్యులు వెంకటేష్,కమలాకర్ ,రాములు ,మహేందర్,మహేష్,సంతోష్,రఘువరన్,నరేష్,సాయికృష్ణ,ప్రదీప్ పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి జయంతి వేడుకలు

ఓదెల,మనం న్యూస్ః ఓదెల మండలంలోని కొలనూర్ ఎస్‌సి కాలని ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు.ఈకార్యక్రమంలో జిల్లా అంబేద్కర్ సంఘం నాయకుడు పల్లే కనుకయ్య మాట్లాడుతూ భారతదేశంలో మొదటి మహిళా అక్షరాస్యురాలు,మొదటి ఉపాధ్యా యురాలు,సంఘ సంస్కర్తని సమాజంలో కులతత్వం పురుష అధిపత్య ధోరణిలు కలిగిన నాటి సమాజంలో పీడిత ప్రజలకు స్త్రీ విద్య అభివృద్ధికి కృషి చేసిన తొలి మహిళ ఉద్యమకారిణి,స్త్రీ విముక్తి కోసం అహర్నిషలు శ్రమించి గొప్ప రచయిత్రి అని కొనియాడారు.యుక్త వయస్సులోనే తన సొక్కాలను వదులుకొని శూద్రు లకు,దళితులకు పాఠశాలలు నడిపిన గొప్ప మానవియురాలు అని అన్నా రు.ఈసందర్భంగా జాతీయ దినోత్సవం కావడం ఆపాఠశాల ప్రధానోపాధ్య యురాలు తిరుమలను సన్మానించారు.పిల్లలు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో పూసాల చంద్రమోహన్‌రెడ్డి,దొడ్డే స్వామి,మద్దెల నర్స య్య ,ఐలయ్య,మధు,రవి,సదయ్య,పాఠశాల సిబ్బంది, పాల్గొన్నారు.



కాసర్ల శ్యాంకు అలిశెట్టి స్మారక పురస్కారం

జగిత్యాల టౌన్, జనవరి 03 (మనం న్యూస్)ః అలిశెట్టి ప్రభా కర్ జయంతి, వర్ధంతిని పురస్కరించుకు ని ఈనెల 12న అలిశెట్టి ప్రభాకర్ స్మారక పురస్కారాన్ని కాస ర్ల శ్యాంకు అంద జేస్తున్న ట్లు కళాశ్రీ ఆర్ట్స్ థియేటర్ వ్యవస్థాపకుడు గుండేటి రాజు, కార్యక్రమ కమిటీ అధ్యక్షులు రేగొండ నరేష్ లు ఒక ప్రకటనలో సంయు క్తంగా తెలిపారు. శుక్రవారం జగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్‌లో సాయం త్రం 6 గంటలకు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి ప్రముఖ సినీ హాస్య నటులు రఘు (జబర్దస్త్ ఫేం), ప్రముఖ మిమిక్రి కళాకారులు శ్రీనివాస్, సినీ దర్శకుడు ప్రవీణ్ చంద్ర, నిర్మాత రమేష్ రాజా, నృత్య దర్శకుడు మిలీనియం శ్రీనివాస్ పాల్గొని జగిత్యాల ఘలక్ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు.వివిధ రంగాలలో సేవలందించిన తెలంగాణ కీర్తి పురస్కారాలు, స్వర్గీయ మోర కళావతి స్మారకార్థం ప్రధానం చేస్తామని వివరించారు.ఈకార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మెన్ గొడిశెల రాజేశం గౌడ్‌కు సత్కారం ఉంటుందని తెలిపారు.


పురస్కారం అందుకోనున్న కాసర్ల శ్యాం

చదువుల తల్లికి ఘన నివాళి...





కోనరావుపేటలో సావిత్రి బాయిపూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న వైనం

కోనరావుపేట, జనవరి 3 (మనం న్యూస్) : చదువుల తల్లికి ప్రతి ఒక్కరు ఘనంగా నివాళి చేయాలనీ సీఐటీయూ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ప్రజా సంఘాల సమాఖ్య కమిటీ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయతి ఉత్సవాలను నిర్వహించారు. జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశంలోనే మొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా సేవలందించి, ఎంతో మందికి అక్షర జ్ఞానం నేర్పించారనీ గుర్తు చేశారు. అనంతరం నాయకులు నాగరాజు, విమల, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

బావి ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

జగిత్యాల/సారంగాపూర్, జనవరి 03 (మనం న్యూస్)ః బావి ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడిన సంఘటన సారంగాపూర్ మండలంలోని రంగపేట గ్రామంలో బుధవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. వివరాల్లో కెళితే రంగపేట గ్రామానికి చెందిన దాసండ్ల దాసు, సలాంద్రి కొమురయ్యలు వ్యవసాయ భావిలో పూడిక మట్టిని తీస్తున్నారు.ఈ క్రమంలో బావి పై మట్టి కూలడంతో బావిలో పనిచేస్తున్న ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని హుటా హుటిన జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రి వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్య చికిత్సలకై కరీంనగర్ ఆసుపత్రికి తరలించినట్లు రంగపేట సర్పంచ్ మద్దెల ఆనంద్ రాజ్ తెలిపారు.



తీవ్రంగా గాయపడిన కొమురయ్య ,దాసు

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

భీమ్‌గల్, జనవరి 3 మనంన్యూస్ : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం బుధవారం తహసీల్దార్ బావయ్య ఏర్పాటు చేశారు. అనంతరం జట్పీటీసీ బాదవత్ లక్ష్మీశర్మనాయక్, తహసీల్దార్ బావయ్య, వైస్ఎంపీపీ శివసారి నర్సయ్య, గ్రామ సర్పంచ్ గుగులోత్ రవినాయక్, కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దొన్కంటి నర్సయ్య చేతుల మీదుగా లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల కన్వీనర్ గుణవీర్‌రెడ్డి, జిల్లా నాయకులు బాదవత్ శర్మనాయక్; పురాణిపేట్ సర్పంచ్ బుర్రదే వేందర్, బాబాపూర్ ఎంపీటీసీ మోహిజ్, చేంగల్ సర్పంచ్ ఆర్మూర్ మహేష్, గోనుగోప్పుల సర్పంచ్ నరేష్, మల్లెల లక్ష్మణ్, సీహెచ్. గంగాధర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



భీమ్‌గల్, జనవరి 3 మనంన్యూస్: మండలంలోని గోనుగోప్పుల గ్రామానికి చెందిన షేక్ హైమద్‌బీ గత కొన్ని నెలల నుంచి అనారోగ్యం కారణంగా ఆపరేషన్ అయి ఆప్పుల పాలు కావడంతో బాల్కొండ ఎమ్మెల్యే, మిషన్ భగీరథ వైస్‌చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డికి విషయం తెలుపడంతో సీఎం రిలీఫ్ ఫండ్ 75 వేల రూపాయలను మంజూరు చేయించారు. బుదవారం టీఆర్ఎస్ నాయకులు షేక్ హైమద్‌బి కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేశారు. గ్రామస్తుల తరపున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో టీ ఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ గుణవీర్‌రెడ్డి, మండల బీసీసెల్ అధ్యక్షుడు హన్మాచారి, సర్పంచ్ కొమ్ము నరేష్, ఎంపీటీసీ, సీనియర్ నాయకులు ఎస్ఆర్. భూమేశ్వర్, స్వామి నాయక్, నర్సయ్య, లక్ష్మీనర్సాగౌడ్, మహే ష్; రమేష్ గౌడ్; అయ్యుం, గౌస్, చంద్, గంగారాం, గ్రామస్తులు పాల్గొన్నారు.

16వార్డులలో మున్సిపల్ ఛైర్మన్ పర్యటన



ఆర్మూర్ ప్రతినిధి, జనవరి 3 మనంన్యూస్: ఆర్మూర్ పట్టణంలోని 16వ వార్డులో సర్వేక్షన్‌లో భాగంగా మున్సిపల్‌చైర్‌పర్సన్ స్వాతిసింగ్‌బబ్లు బుధవారం పర్యవేక్షించారు. 16వ వార్డులోని మురికికాలువలు, చెత్తచెదరం, పరిసరాల పరిశుభ్రతపై కాలనీవాసులతో వార్డులలో తిరుగుతూ మున్సిపల్‌చైర్మన్ అవగాహన కల్పించారు. ఆమె వెంట మున్సిపల్ వైస్‌చైర్మన్ లింగాగౌడ్, పోలమధుకర్, పండిత్‌ప్రేమ్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

4వ వార్డులో మహిళలకు అవగాహన...

ఆర్మూర్ పట్టణంలోని 4వ వార్డులోని మున్సిపల్‌చైర్‌పర్సన్ స్వాతిసింగ్‌బబ్లు స్వచ్ఛ సర్వేక్షన్‌పై మహిళలకు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత, చెత్తను డంప్‌చేసే విధం గా, ఇంటిలో బుట్టిలలో చెత్తను వేసుకోవాలని మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శైలజ, కౌన్సిలర్ నర్సింహరెడ్డి, మున్సిపల్ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.



ఘనంగా సావిత్రిబాయి పూలే 186 జయంతి వేడుకలు



సావిత్రిబాయిపూలేజయంతి వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం

భీమ్‌గల్, జనవరి 3 మనంన్యూస్: మండల కేంద్రంలోని కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం మహాత్మపూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఉత్సవ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ సావిత్రిబాయి పూలే 186వ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ గుగులోత్ రవినాయక్; మండల విద్యాధికారి డి.స్వామి, కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయం ఎస్‌వో ప్రిన్సిపాల్ సుమలత, ఉత్సవ నిర్వాహణ కమిటీ సభ్యులు గట్టు ఈశ్వర్, అంబేద్కర్ అవార్డు గ్రహీత గుర్రపు రాజేశ్వర్, పర్స అనంత్‌రావు, ఉపాధ్యాయులు సురేందర్, భూమేశ్వర్, మచ్చ గంగాధర్, ఎడ్ల శేఖర్, దామోదర్, రమేష్, మహేష్, కృష్ణ, విద్యాలయం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ బియ్యం పట్టివేత

నిజామాబాద్ క్రైం,(బోధన్): జనవరి 3 మనంన్యూస్: బోధన్ పట్టణంలో బుధవారం ఉదయం బెల్లాల్ రోడ్ రైల్వేగేట్ వద్ద అక్రమంగా రెండు ట్రాలీ ఆటోలు ఎపి01 4610, టిఎస్ 30 టి 1831 అనే ఆటోలో రేషన్ బియ్యం తరలిస్తుండగా డ్యూటీలో ఉన్న పోలీసులు తనిఖీ చేయగా అక్రమ బియ్యం తేలడంతో వాటిని పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఒక ఆటో హైదరాబాద్ నుంచి మహారాష్ట్రలోని బిలోలి గ్రామానికి మరో ట్రాలీఆటో నిజామాబాద్ నుంచి మహారాష్ట్రలోని బిలోలి గ్రామానికి తరలిస్తుండగా పట్టుకున్నామని బోదన్ సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈసందర్భంగా ఆటోకు సంబంధించిన ఎస్‌కె. సాజిద్, ఎస్‌కె. ముస్తాద్, ఎస్. మోహన్, జాఫర్‌లను అరెస్టు చేసి వారిపై కేసునమోదు చేశామని తెలిపారు. ఈబియ్యాన్ని డిప్యూటీ తహసీల్దార్ శశిభూషణ్‌కు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో బోధన్‌సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై గోవింద్, డిప్యూటీ తహసీల్దార్ శశిభూషణ్, వసంత, ఎఎస్సై ఫిటర్, ఎస్‌బి. కానిస్టేబుల్ వంశీ తదితరులు పాల్గొన్నారు.